ISALANADHRA Phone 6375

ఉదయం

Regd. No. H. 203

# విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 16] విజయవాడ 25—4—1967 మంగళవారం [ 6 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

| | ఏజెంటు ద్వారా | | పోస్టు ద్వారా |
|---|---|---|---|
| నెలకు | రు. 3-75 | ... | రు. 4-25 |
| 3 నెలలకు | రు. 11-25 | ... | రు. 12-75 |
| 6 నెలలకు | రు. 22-00 | ... | రు. 25-50 |
| సంవత్సరానికి | రు. 44-00 | ... | రు. 51-00 |

# 'బీహారు క్షామపీడితులకు వెనువెంటనే సర్వసహాయం చేయండి'

## అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, పార్టీలకు, సంస్థలకు రెవిన్యూ మంత్రి శ్రీ ఇందర్‌దీప్‌సిన్హా విజ్ఞప్తి

### వందసంవత్సరాలలో ఇలాంటి ఘోరక్షామం రాలేదని వివరణ

కలకత్తా, ఏప్రిల్ 23

బీహార్‌లో క్షామ పీడితులైన లక్షలాది మంది ప్రజల, పశువులప్రాణరక్షణకు ఆహార తదితరపదార్థాలనుపంపినసహాయపడవలసిందిగా బీహారు రెవెన్యూ మంత్రి శ్రీ ఇంద్రదీప్ సిన్హా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, అన్ని రాజకీయ పార్టీలకు, తదితర జాతీయ, అంతర్జాతీయ సంస్థలకు విజ్ఞప్తి చేశారు

సారవంతమైన భూములున్నప్పటికీ కరువుచే బీహారు ఆర్థిక వ్యవస్థ విధ్వంసమవుతుందని ఆయన అన్నారు.

శ్రీ సిన్హా పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, గంగానదిదక్షిణాన 23 400 చ. మైళ్ళ విస్తీర్ణం కలిగి, కోటి 27 లక్షల జనాభాగల ప్రాంతాన్ని మాత్రమే క్షామ ప్రాంతంగా ప్రభుత్వంప్రకటించినప్పటికి, గంగానదికుత్తరాన, ఇంతమందింతమన్నప్రాంతంలోనూ క్షామ జనదేవరిస్థితులున్నాయనీ, ఇక్కడమూడుకొన్ని ప్రాంతాలను క్షామప్రాంతాలుగా ప్రకటించవలసి వుంటుందనీ అన్నారు.

"ఈ ఏడు బీహారు కరువు గతవంద సంవత్సరాలలో వచ్చిన కరువు లన్నింటికీ మించిపోయింది. ఇది గత సంవత్సరం వర్షాలు పడకపోవడంవల్ల మాత్రమే సంభవించిందికాదు. పంచవర్ష ప్రణాళికలు మామూలు ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం కూడా ఈ విషాదపరిస్థితికి కారణం" అన్నారు శ్రీ సిన్హా.

### క్షామ ప్రాంతాల్లో వాలంటీర్ దళాలు ఏర్పాటు

#### బీహారు కమ్యూనిస్టుపార్టీచే

పాట్నా, ఏప్రిల్ 23

బీహారు క్షామనివారణ కమిటీ, రాష్ట్ర ప్రభుత్వం వీటితో దాటు సహాయ కార్యక్రమం అమలు జరిపేందుకై క్షామ ప్రాంతాలలోని ప్రతిజిల్లాలోను, తోనులోను, పంచాయితీలోనూ గల కమ్యూనిస్టుపార్టీ సభ్యులు యావన్మందీ వాలంటీర్ దళాలుగా ఏర్పడవలసిందిగా బీహార్ కమ్యూనిస్టుపార్టీ ఆదేశించింది.

ఎటువంటి దాన్యంలేకుండా అన్ని స్థాయిలలో అఖిలపక్ష సహాయ కమిటీలను ఏర్పాటు చేయడంలోను, ఉచిత సహాయం, రుణాలు అవసరమయినవారి పట్టీలు తయారు చేయడంలోను, మిగిలినచోట్లఉచిత భోజన కేంద్రాలు ఏర్పాటు చేయడంలోను కరువు పనుల పథకాలుతయారుచేయడంలోనుపాలుపంచుకోవలసిందిగా బీహారు కమ్యూనిస్టుపార్టీ వీరిని ఆదేశించింది.

కంట్రాక్టర్లుకార్మికులకునిర్ణీతరేట్లప్రకారం వేతనాలుఇచ్చేలాగా నిఘాపుంచవలసిందిగాను అవినీతి పరులైన అధికారులను, అధికలాభార్జనపరులను ఒక కంట కనిపెడుతూ వుండవలసిందిగాను హెచ్చరించింది.

కొన్ని ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు బలపడుతూ, ఇలాంటి పరిస్థితులే వున్న ఇతర ప్రాంతాలను కూడా కరువు ప్రాంతాలుగా ప్రకటించి ఫామిన్‌కోడ్‌ను అక్కడ అమలు పరచవలసిందిగా రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జగన్నాథ్ సర్కార్ నేడొక పత్రికా ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆహారధాన్యాల ధరలను గట్టిగా అదుపులో వుంచడం, ఆహార నిల్వలను బయటికిలాగే కార్యక్రమాన్ని కొనసాగించడం, ఎక్కడ బయటబడ్డ ధాన్యాన్ని అక్కడి రక్షణ ప్రజలుకుపరసమైనధరలకుఅమ్మడంతక్షణమే తీసుకొనవలసిన చర్యలని ఆయనఅన్నారు.

### సుర్గుజా జిల్లాలో ఆరు ఆకలి చావులు

రాయపూర్, ఏప్రిల్ 24

సూరజ్, ఉత్తర ప్రదేశ్ సరిహద్దులోని సుర్గుజా జిల్లా పాల్‌తహసీల్‌లో ఆరుగురు కరువు చావులు సంభవించాయని సమాచారం. మధ్యప్రదేశ్ మాజీ మంత్రి బ్రోజ్‌లాల్ వర్మ, సుర్గుజాజిల్లా సర్వోదయ కమిటీ కార్యదర్శి శ్రీ రామానంద ఖాడే దెప్పారు.

శ్రీ రామానంద ఖాడే నేడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ, పాల్ తహసీల్, బాంధవ్‌గఢ్, బలరామ్‌పూర్‌లోని కొన్ని ప్రాంతాలలో పరిస్థితులు మరీతీవ్రంగా వున్నాయని అన్నారు. శ్రీరామానందకూడా పై ప్రాంతాలలో పర్యటించివచ్చారు.

ఈ ప్రాంతంలో కరువు బాధితుల సహాయక కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో వినియోగించాలని సర్వోదయ కార్యకర్తలు నిశ్చయించుకొన్నారని అన్నారు

మే 3 వ తేదీకి నుండి మే 30 వరకు సుర్గుజాజిల్లాలో మధ్యప్రదేశ్‌లోని సర్వోదయ కార్యకర్తలు యాత్రలుచేస్తూ సహాయక కార్యక్రమాలు అమలుపరుస్తారని అన్నారు.

మే నాటికి పై జిల్లాలో 60 వేల టన్నుల ఆహార ధాన్యాలు నిల్వచేయాలనీ, అన్నారు.

సర్వోదయ నాయకుడు దాదా ధర్మాధికారి ప్రకాష్ యేర్పాటుచేసిన పౌరుల సహాయక కమిటీ, భారతసేవకులూనూ, అంతర్జాతీయంగానూ వున్న సంస్థలకు విజ్ఞప్తిచేస్తూ ఈ జిల్లాలలోని అధివాసులకు సహాయం ఇవ్వవలసిందిగా కోరామని అన్నారు.

### కృష్ణా డెల్టాలో అధికంగా రెండవపంట

#### మరికొన్ని రోజులపాటు సాగర్‌నీరు విడుదల చేస్తున్న కారణంగా

నాగార్జునసాగర్, ఏప్రిల్ 24

నాగార్జునసాగర్ నుండి అదనంగా మరికొన్ని రోజులకు నీరు విడుదల చేయబడుతున్నందుకు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాడెల్టా ప్రాంతంలో అధికంగా రెండవ పంట పండగలదని తెలుస్తున్నది.

నాగార్జునసాగర్ నిర్మాణానికి ఆపరోధం కలిగినప్పటికీ, మరికొన్ని రోజులపాటు టన్నెల్ గేట్లు మూసి వేయడం వాయిదావేస్తున్నారనీ, పరిణామం రెండవ పంటకు నీరు అందుతున్నదని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

మొదట అనుకొన్నవిధంగా కృష్ణాడెల్టాకు ఏప్రిల్ 15 వరకే విడుదల చేయవలసి వుంది.

అయితే మరికొన్ని రోజులు నీరు విడుదల చేయవలసిందిగా డెల్టా రైతులు డిమాండ్ చేసిన ఫలితంగా అనుకొన్న తేదీకి మించి నీరు విడుదల చేయడానికి నాగార్జున సాగర్ సంస్థ నిర్ణయించింది. ఏప్రిల్ చివరివరకు నీరు లభ్యం అవుతుంది.

### త్వరలో మరో అఖిల భారత పార్టీ ఆవిర్భావం

#### పాట్నాలో జరిగే మాజీ కాంగ్రెస్ వాదుల సదస్సులో; బీహార్ జనక్రాంతిదళ్ కార్యదర్శి వెల్లడి;

ధన్‌బాద్ (బీహార్), ఏప్రిల్ 24

ఒకే వేదిక, ఏకాకం, కార్యక్రమంతో అఖిలభారత రాజకీయ పార్టీలు యేర్పాటు చేసూలన్న లక్ష్యంతో నేడు 13 14 తేదీలలో పాట్నాలోజరిగే మాజీకాంగ్రెస్‌వాదులసదస్సు యేర్పాటు చేయబడుతున్నదని బీహార్‌రాష్ట్ర జనక్రాంతిదళ్ కార్యదర్శి శ్రీ శివకుమార్ సిన్హా నిన్న యిక్కడ చెప్పారు.

ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో ఎన్నికలబెంగాల్‌లోనిబంగ్లా కాంగ్రెస్, ఒరిస్సాలోని జన కాంగ్రెస్, రాజస్థాన్‌లోని జనతాపార్టీఏర్పడినపార్టీలసభ్యులుఈసదస్సుకు హాజరవుతారని అన్నారు. మధ్య ప్రదేశ్, ఉత్తరప్రదేశ్ నుండి గూడా యీలాంటి పార్టీలు హాజరవుతాయని అన్నారు, కాంగ్రెస్ పార్టీ పేరు అప్రతిష్ఠపాలు అయినకారణంగా కొత్తగా ఆవిర్భవించే యీ పార్టీకి మరో మంచి పేరు పెడతామని ఆయన అన్నారు,

కాంగ్రేసేతర ప్రభుత్వాల ముఖ్యమంత్రులందరూ యీ సదస్సుకు హాజరు కాగలరని భావిస్తున్నామని అన్నారు,

ఈ సదస్సుకు జనక్రాంతిదళ్ అతిథిగా వుంటుందని అన్నాడు.

బీహార్ ఐక్యసంఘటన ప్రభుత్వంలో యెలాంటి విభేదాలు లేవని అన్నారు.

### ఇండొనేషియా వదలి వెళ్ళిపోవలసిందిగా చైనా దౌత్యోద్యోగులకు ఆదేశం

జకార్తా, ఏప్రిల్ 24

గత వారం యిక్కడ జరిగిన ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనకు నాయకత్వం వహించిన యిక్కడ చైనా దౌత్యోద్యోగులను దేశంనుండి వెళ్ళిపోవలసిందిగా ఆదేశాలు యివ్వబడ్డాయని ఇండొనేషియా విదేశాంగ మంత్రి శ్రీ ఆదమ్ మాలిక్ నేడిక్కడ చెప్పారు.

### జూన్‌లో వైద్య కళాశాలల డీన్ల సమావేశం

#### కేంద్ర ఆరోగ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 24

పోస్టుగ్రాడ్యుయేటు విద్యార్థుల విద్యార్థి వేతనం యిచ్చేందుకున్న అవకాశాలను పరిశీలించేందుకు వీలుగా దేశంలోవున్న వైద్య కళాశాలల డీన్ల సమావేశం వచ్చే జూన్‌లో యేర్పాటుచేయబడుతుందని, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డా॥ దండవతేఖర్ నేడిక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వైద్యపోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థుల అసోసియేషన్‌లో ప్రసంగిస్తూ అవసరమైన వసతులు యెక్కువచ్చేట్లు చూసి రీసెర్చి కాలంలో వైద్య విద్యార్థులకు నెలకు 250 నుండి 300 రూపాయలవరకు లభించేట్లు చూడవలసి వుందని అన్నారు.

వారు పట్టా పుచ్చుకొన్న తర్వాత గూడా వారి తల్లిదండ్రులపై వారు యింకా ఆధారపడేటట్లు చేయరాదని అన్నారు.

ప్రభుత్వం విద్యార్థి వేతనాలు యివ్వలేకపోతే వైద్యసంస్థల అధికారులవద్ద కొంత మొత్తం వుంచి వారికి వడ్డీలేని అప్పులు యివ్వవచ్చునని ఆయన అన్నారు.

### ప్రతి కుటుంబంనుండి బీహారుకు ఒక రోజు రేషన్

#### పంపడానికి హైద్రాబాద్ సభ నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 23

బీహారు క్షామపీడితులకు పంపించడానికై హైద్రాబాదులో ప్రతికుటుంబంనుండి ఒక రోజు రేషన్‌ను వసూలు చేయాలని బేగం బజారులో జరిగిన పౌరులసభలో నిర్ణయించారు

ధాన్యతరుల ప్రముఖ పౌరులు ధాన్యం వసూలుచేసే బాధ్యతలను నిర్వహించడానికి ముందుకువచ్చారని నన్ను విజ్ఞప్తిచేసింది.

ఇందుకై ఒక కేంద్ర సంస్థను ఏర్పాటు చేయనున్నారు.

అంగీకరించాయని పంజాబ్ ఐక్యసంఘటన ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్‌సింగ్ నేడిక్కడ పత్రికల వారికి చెప్పారు.

ఈ అంగీకారాన్ని పంజాబ్ తిరగ దోడదని అన్నారు.

చండీఘర్ సమస్యపై ప్రధాని మధ్యవర్తిత్వం విషయాన్ని గురించి హోంమంత్రి యితీచవలనే తనకు తెలియచేశారనీ ఆయన అన్నారు.

రెండు రాష్ట్రాలకు రెండు హైకోర్టులు, యిద్దరు గవర్నర్లువుండే విషయం గూడా తెలిపారని అన్నారు.

పంజాబ్ ప్రభుత్వం జవాబుచూస్తూ యీ అంగీకారాన్ని దృఢీకరిస్తుందని చెప్పారు.

మధ్యవర్తిత్వపు హరియానా మాజీ ముఖ్యమంత్రి శ్రీ భగవత్ దయాల్ అంగీకరించలేకపోతే అని పత్రికలవారు అడుగగా ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు యిందుకు అంగీకరించారనీ యిది అందరికి తెలిసిన విషయమేనని అన్నారు.

గవర్నర్, హైకోర్టులతోసహా హరియానాతో ఉన్న ఉమ్మడి సంబంధాలు త్రెంచుకొనడానికి తాను సిద్ధంగావున్నానని అన్నారు,

### రాష్ట్రపతి పదవికి పోటీ

## కోకా సుబ్బారావుకు తెన్నేటి మద్దతు

విజయనగరం, ఏప్రిల్ 24

రాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికలలో ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ కోకా సుబ్బారావును బలపరచగలనని పార్లమెంటులోని ప్రోగ్రెసివ్ గ్రూపు ఉపనాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం చెప్పారు.

పార్లమెంటులో ప్రోగ్రెసివ్ గ్రూపుకు 24 మంది సభ్యులున్నారు శ్రీ హుమాయూన్ కబీరు ఈగ్రూపునాయకత్వం వహిస్తున్నారు

తమ గ్రూపులోని ఇతర సభ్యులనుసైతం శ్రీ కోకా సుబ్బారావును ఓటు చేయడానికి ఒప్పించేందుకు కృషి చేయగలనని శ్రీ తెన్నేటి చెప్పారు.

ఈ గ్రూపు కోకాసుబ్బారావును బలపరచదని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ఆయన ధృవపరిచి తీసుకరాగా" శ్రీ రాధాకృష్ణన్ తమ పదవినుండి విరమిస్తారని ప్రకటించకుండావుండి. శ్రీ కోకా సుబ్బారావు ప్రధాన న్యాయమూర్తి పదవికిరాజీనామా యివ్వకుండా వున్నసమయంలోతమ గ్రూపుపై బరిలోదిగనని చెప్పారు. కానీ పరిస్థితులు మరోవిధంగా పరిణమించాయనీ, ఈ పరిస్థితిలో తమ గ్రూపులోని సభ్యులు తమ కిష్టమొచ్చిన అభ్యర్థికి ఓటుచేయడానికి అవకాశం కల్పించాలని తాను శ్రీ హుమాయూన్ కబీర్‌కు లేఖ రాశానన్నారు. (శ్రీ హుమాయూన్‌కబీర్, శ్రీ జాకిర్ హుసేన్‌ను బలపరుస్తున్నట్లు ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.) ప్రతిపక్షాల అభ్యర్థి రాష్ట్రపతి పదవికి ఎన్నిక కాగలడన్న ఆశాభావాన్ని

(మిగతా 5వ పేజీలో)

### ఫధాని మధ్యవర్తిత్వానికు గుర్నామ్ సింగ్ అంగీకారం

#### చండీఘర్ సమస్యపై

చండీఘర్, ఏప్రిల్ 24

చండీఘర్ సమస్యపై ప్రధాని మధ్యవర్తిత్వానికి పంజాబ్ - హరియానా ప్రభుత్వాలు

నా పేరు భైరవుడు

భల్లాణ సామ్రాజ్యానికి మహామంత్రిని. నా జీవిత ధ్యేయం ఒక్కటే — నా ఏకైక పుత్రిక మాధవీ, మేనల్లుడు సురేంద్రుడూ భల్లాణ సింహాసనంపై అభిషిక్తులు కావడం. అందుకే నా మేధస్సును మథించి, మానవమాత్రు డెవడూ ఛేదించలేని పద్మవ్యూహాన్ని పన్నాను. మాధవీ సురేంద్రుల పెళ్ళి, పెద్దవారై నా కోర్కె ఈడేరబోతున్న సమయాన, కోటలో ప్రవేశించాడు ఒక వీర యువకుడు. అతనిపేరు 'సురేంద్రుడు' అతని రాకతో కోటలో ఎన్నో సమస్యలు తలెత్తాయి. ఎన్నో అనుకోని సంఘటనలు జరిగినై. ఆ అవాంతరాలను అధిగమించడానికి, నా అధికారాన్ని నిలబెట్టుకోటానికి నేనేం చేశానో నా చాణక్య నీతి మీ మెదడుకు మేత అవునో కాదో! ఉత్కంఠ ఉద్వేగాలతో ప్రతిక్షణమూ మిమ్మల్ని ఉద్రేకపరచే ఉత్తమ చిత్రం.

విశ్వశాంతి

కరణమోట్టు

దర్శకత్వం C. S. రావు, B.A.(Hons) నిర్మాత U విశ్వేశ్వరరావు B.Sc.

సంగీతం... K.V. మహాదేవన్

చూచి తీరండి! త్వరలో రిలీజ్

### వ్యవసాయ కార్మిక మహాసభ సన్నాహం

#### కృష్ణాజిల్లా నుండి 300 మంది ప్రతినిధులు పాల్గొనడానికి కృషి

విజయవాడ, ఏప్రిల్ 24

మే నెలలో గుంటూరుజిల్లా పెదవడ్లపూడిలో జరగనున్న ప్రథేశ్ వ్యవసాయ కార్మిక మహాసభకు చురుకుగా సన్నాహాలు సాగుతున్నాయి. కృష్ణా జిల్లా నుండి 300 మంది ప్రతినిధులను పంపడానికి జిల్లాకమ్యూనిస్టుసమితి నిర్ణయించి కృషి చేస్తున్నది

మే 15 వ తేదీకి జిల్లా వ్యాపితంగా పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని, పెదవడ్లపూడిలోజరుగనున్న ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభకు వివిధతాలూకానుండి 300మంది ప్రతినిధులను పంపాలని జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు అంతా స్వయంగా దాన్యత వహించి వ్యవసాయ కార్మిక సంఘాన్ని 200 గ్రామాలలో నిర్మించి కూలిరేట్లు, వేతనాలు, బంజరు మొదలగు సమస్యలపై ఆందోళనపోరాటాలు నడపాలని కృష్ణా జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం నిర్ణయించింది.

సమావేశం ఏప్రిల్ 19, 20 తేదీలలో విజయవాడలో శ్రీ ఎ. బోధాయన్‌గారి అధ్యక్షతన జరిగింది.

తొలుత ఆహ్వానసంఘపు శ్రీమతి వీరమాదనేని విమలాదేవి, శ్రీ కోటగిరి పార్థసారథి, డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డిగార్లను జోహార్లర్పిస్తూ సమావేశం తీర్మానించింది.

ప్రదేశ్ సమితి సెక్రటేరియట్ సభ్యులు శ్రీ జి. యలమందారెడ్డిగారు ఎన్నికల అనంతరం రాజకీయ పరిస్థితులపై యిటీవల జరిగిన ప్రదేశ్ సమితి సమావేశం నిర్ణయాలపై రిపోర్టు నివ్వగా, బలమైన వ్యవసాయ కార్మిక పుర్మమాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకతనుపార్టీ నిర్మాణాన్ని పటిష్టవంతం చేయవలసిన ఆవసరాన్ని శ్రీ యలమందారెడ్డిగారు వివరించారు.

వ్యవసాయ కార్మిక రంగంలో పార్టీ కర్తవ్యాలపై చర్చ జరిగింది. జిల్లాసమితి సభ్యులే ప్రతిఒక్కరూ యితర బాధ్యతలను నిర్వహిస్తూనే తమకు వీలైనన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మికసంఘ నిర్మాణానికి పూనుకోవాలని సమావేశం తీర్మానించింది.

సమావేశానికి ఎలాగయిన సమితి సభ్యులు 170 గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మించడానికి వ్యక్తిగతబాధ్యత తీసుకున్నారు. సమావేశానికి హాజరుకాలేకపోయిన సమితి సభ్యులుకూడ ఇదే పద్ధతిగా

(మిగతా 5 వ పేజీలో)

### రిట్రెంచిమెంటు

#### ముఖ్యమంత్రికి యన్.జి.వో. నాయకుని విజ్ఞప్తి

హైద్రాబాద్, ఏప్రిల్ 23

ఉద్యోగుల రిట్రెంచ్‌మెంటు సమస్యను అమలు జరపవద్దని హైద్రాబాద్ యన్ జి వో. యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె ఆర్. ఆమోస్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి నేడు విజ్ఞప్తి చేశారు.

ఆఫీసుగదులలోఏయిర్‌కండిషనర్ యంత్రాలను అమర్చడానికి మంత్రుల కారుల ఇంజన్ల ఆధునికీకరణకు బోలెడు డబ్బు ఖర్చు పెడుతూ పొదుపు పేరుతో ఉద్యోగులను పనినుండి తొలగించడం దారుణమని శ్రీ ఆమోస్ విమర్శించారు.

### ఇప్పటికే మార్కు జీతాలు అందని డెల్టా కిలాసీలు

గుంటూరు, ఏప్రిల్ 24

కృష్ణా (పశ్చిమ) తెలాని నల్ డివిజన్ డెల్టా కలాసీలకు మార్చి జీతం ఇంకా రానందున వారు ఎంతో బాధపడుతున్నారు. ఇంట్లోని సామానులు మొదలగునవి తాకట్టు పెట్టవలసి గడువుకూ జీతానికై ఎదురు చూస్తున్నారు.

### మే 1 శెలవు ప్రకటన

#### మద్రాసు ప్రభుత్వంచే

మద్రాసు, ఏప్రిల్ 24

మే 1 శెలవు దినంగా మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది. మే దినోత్సవాల సందర్భంగా యీ శెలవు ప్రకటించబడినట్లు నేడిక్కడ పత్రికల వారికి తెలిపింది.

### రాజస్థాన్ గవర్నర్‌కు 101 మంది సభ్యులుగల జాబితా సమర్పణ

#### సంయుక్తదళ్ చే; జనసంఘఅధ్యక్షుని వెల్లడి

జైపూర్, ఏప్రిల్ 24

తమను బలపరిచే 101 మంది శాసనసభ్యుల జాబితాను సంయుక్తదళ్ నేడు రాజస్థాన్ గవర్నర్‌కు సమర్పించిందని జనసంఘ్ అధ్యక్షుడు, శ్రీ సతీష్‌చంద్ర అగర్వాలా నేడిక్కడ పత్రికల వారికి చెప్పారు

ఈ 101 మంది శాసన సభ్యుల పేర్లు గల పత్రం పేరిన కవరు రాష్ట్ర గవర్నర్‌కు అందజేయబడిందని ఆయన అన్నారు.

తమను బలపరిచే వారి జాబితాను సమర్పించవలసిందిగా కాంగ్రెస్, శాసనసభపార్టీ నాయకునికి సంయుక్త దళ నాయకునికి రాష్ట్రగవర్నర్ లేఖలు వ్రాస్తూ, తెలియచేసిన విషయం పాఠకులకు విదితమే రాష్ట్ర శాసన సభలో మొత్తం 184 సభ్యులున్నారు. ఖాళీగా వున్న రెండు స్థానాలను ఎన్నిక జరగవలసి వుంది.

94 మంది సభ్యుల జాబితాను కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకుడు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా అందచేసిన విషయం పాఠకులకు విదితమే.

### మధ్యప్రదేశ్‌లో గోధుమ కొనుగోలు ధర హెచ్చింపు

#### ధాన్య సేకరణకు వీలుగా

భోపాల్, ఏప్రిల్ 24

సెంట్రల్, ధాన్య సేకరణకు వీలుగా వివిధ రకాల గోధుమ ధరను పెంచడానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ హెచ్చింపు ధర యివ్వటి నుండి అమలులోనికి వస్తుంది.

ధర పరంను ప్రకటిస్తూ రాష్ట్ర ఆహార మంత్రి కిశోరీలాల్ ఖుప్రా, కేంద్రం నుండి ప్రత్యేకంగా అనుమతిపొందిన తర్వాత యీ పథంగా చేయవలసుకొన్నామని అన్నారు.

మామూలుగా క్వింటాల్ గోధుమకు 2.50 పైసలు ధర పెంచడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి యిచ్చిందని అయితే కేంద్రాన్ని మరింత ఒప్పించగా గోధుమ ధర పెంచడానికి అంగీకరించారని ఆయన అన్నారు.

గోధుమధర పెంచిన ఫలితంగా రైతులకు మంచి లాభం కలుగగలదని తాను ఆశిస్తున్నానని అన్నారు.

ఈ ప్రకటన అనుసరించి రాష్ట్రంలో ఒకటవనంబర్ గోధుమ క్వింటాల్‌కు 77 రూపాయలు వుంటుంది. గత సంవత్సరం 65 రూపాయలు మాత్రమే.

మిగతారకం ధరలుకూడా యిలాగే పెంచబడ్డాయి.

### ఈశాన్య బొంబాయి నియోజకవర్గం ఓట్లు లెక్కింపు

బొంబాయి, ఏప్రిల్ 24

ఈశాన్య బొంబాయి నియోజకవర్గంలో నేడు ఓట్లు లెక్కింపు ప్రారంభమైంది. నేటి సాయంత్రం 5 గంటలకు 2 లక్షల ఓట్లు లెక్కించారు. శ్రీ మీనన్ కంటే శ్రీమతి తారా సప్రికి 17 వేల మెజారిటీ వున్నది.

### భావనగర్ ఉపఎన్నికలో 40 శాతం పోలింగ్

భావనగర్, ఏప్రిల్ 24

భావనగర్ లోక్‌సభ స్థానానికి నిన్న జరిగిన ఉప ఎన్నికలో 40 శాతం పైగా ఓటర్లు తమ ఓటును వినియోగించారు ఈ నియోజకవర్గంలోని ఓటర్లసంఖ్య 4,65,400.

గుజరాత్ ఆర్థికమంత్రి శ్రీ జస్వంత్ మెహతా లోక్‌సభా, శాసనసభ స్థానాలకు ఎన్నికై, లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఫలితంగా ఈ ఉపఎన్నిక జరిగింది.

సోషలిస్టు ప్రసన్నవదనమెహతా(కాంగ్రెస్), మహదా (స్వతంత్ర), బలోక్ ముగురు ఇందిరాపెంట్లు పోటీపడ్డారు.

గత ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికలలో ఈ నియోజకవర్గంలో 62 శాతం ఓటర్లు పోలింగులో పాల్గొన్నారు.

ఓట్లలెక్కింపునేటిసాయంత్రం సుమారుమైదునేటి సాయంత్రానికి ఫలితం ప్రకటించబడుతుంది.

# విశాలాంధ్ర

## గుత్త పెట్టుబడి దారీవర్గాలకు కేంద్రప్రభుత్వ జోహుకుం

కొద్దిమంది చేతుల్లో సంపద పోగుపడరాదనీ, అది సమాజానికి హానికరమనీ ఎన్నికలలో ప్రజల ముందుకు వచ్చినప్పుడు కాంగ్రెస్ నాయకులు ఉపన్యాసాలు చెవుతారు తమ మహాసభలలో తీర్మానాలు చేస్తారు. పంచవర్ష ప్రణాళికలకు ఉపోద్ఘాతాలు వ్రాస్తారు

కాని ఆచరణ వచ్చే సరికి దేశంలో ఉన్న కొద్దిమంది పెటుబడిదారులు దేశసంపద సంతనూ చేజిక్కించు కోటానికి అనువైన విధానాలనే కాంగ్రెస్ నాయకులు అవలంబించుతున్నారు సమాజంలో ఆర్థికఅసమానత్వాన్ని నిర్మూలించు తామనే కబుర్లు ప్రజలకళ్ళలో దుమ్ముకొట్టడానికి మాత్రమే వారు చెబుతూన్నారని స్పష్టంగా తేలి పోతూంది.

గత 10 సంవత్సరాలలోను పారిశ్రామిక లైసెన్సులన్నీ కొద్ది మంది గుత్త పెట్టుబడిదారులకే దఖలు పడుతున్నాయనీ ఇందు వలన ఆర్థిక రంగంలో గుత్తాధిపత్యం విపత్కరంగా పెరిగిపోతున్నదనీ ప్రణాళిక సంఘానికిప్రొఫెసర్ హజారి ఒకనివేదిక సమర్పించారు ఈ గుత్తాధిపత్యం అరికట్టడానికి ప్రొఫెసర్ హజారి అనేక సూచనలు కూడా చేశారు.

ఈ నివేదికను పార్లమెంటుకు సమర్పించాలని సభ్యులు కోరితే ప్రభుత్వం అనేక కుంటి సాకులు చెప్పి దీనిని కప్పిపుచ్చాలని చూసింది. కాని కాంగ్రెసు సభ్యులతోసహా వివిధ రాజకీయ పక్షాలకు చెందిన వారు వత్తిడి చేసిన ఫలితంగా ఈ నెల 7వ తేదీన రాజ్యసభకు అందజేయకతప్పలేదు.

ఈ నివేదికలో అనేక ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి 1957-66 సంవత్సరాల మధ్య మంజూరైన రకరకాల పారిశ్రామిక లైసెన్సులలో అత్యధిక భాగం ఒక్క బిల్లా కుటుంబానికే దఖలు పడ్డాయనీ అయా వస్తువుల ఉత్పత్తిలో మరొకరికి స్థానంలేకుండా పోయిందనీ వెల్లడైంది.

అనేక మాయోపాల ద్వారాను, రుజువైంది.

ఉద్యోగులను లోబరచుకొనడం ద్వారానూ ఇదివరకే ఆర్థిక ప్రాబల్యంగలవారు లైసెన్సులన్నీ కాజేయడానికి ప్రస్తుత లైసెన్సింగ్ విధానం వలన విలవుతూంది గనుక పెండర్ల పద్ధతి అనుసరించాలని ప్రొఫెసర్ హజారి సూచించారు అంతేకాక లైసెన్సులు అవసరం లేకుండా పరిశ్రమలు నెలకొల్పుకోడానికి ఉన్న రు 2½ లక్షల పెట్టుబడి పరిమితిని రు 1 కోటి పరిమితికి పెంచాలని హజారి సూచించారు. ఇందువలన లైసెన్సుల బెడదలేకుండా ఎక్కువ మంది అయా పరిశ్రమల స్థాపనకు ముందుకు రావడానికి తద్వారా గుత్తాధిపత్య ధోరణులు తగ్గడానికి వీలవుతుంది

ప్రొఫెసర్ హజారి చేసిన సిఫారసులను అమలుజరపడం సాధ్యం కాదని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వాదించడం చూస్తే గుత్తపెట్టుబడి దారీవర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఎంత జోహుకుం చేస్తున్నదో స్పష్టమవుతూంది.

గుత్తపెట్టుబడిదారీ సంస్థలకు లైసెన్సులు ఇవ్వకుండా నిరాకరించడం ప్రస్తుతం ఉన్న చట్టాల ద్వారా సాధ్యంకాదట పెండర్ల పద్ధతిని లైసెన్సులు యివ్వడం కూడ వీలుపడ దట లైసెన్సులు అక్కర్లేకుండా పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రస్తుతంఉన్న పరిమితిని హెచ్చించడం వలన అత్యవసరమైన ముడిసరుకులు, విదేశీమారకం, చెదిరిపోగలవట ఇది గుత్తపెట్టుబడిదారీ వర్గాల వాదనలను చిలకపలుకలవలె వల్లించడం వినా వేరుకాదు

దేశఆర్థికవ్యవస్థపై 75 కుటుంబాలు నేడు పెత్తనం చేస్తున్నాయి ఈపెత్తనాన్ని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఎంతమాత్రం సంసిద్ధం కావడంలేదు, ఈ వర్గాలకు మరింతగా లొంగిపోయే మార్గంలోనే పయనించ దలచుకుంది ఈ పారిశ్రామిక లైసెన్సుల విధానంలో కేంద్ర ప్రభుత్వం అవలంబించ దలచినపై ఖరినిబట్టి ఇది మరోసారి తేలుతుంది.

## అమెరికా అండతో గ్రీస్ మితవాద శక్తుల కుట్ర

జనరల్ ఎన్నికలు ఇక కొద్ది రోజులలో జరుగనుండగా ప్రస్తుత ప్రధాన మంత్రి కన్‌యోన్టిక్ కనెల్లోను, ఇతర మంత్రులను అరెస్టు చేసి గ్రీస్ సైన్యం ఏప్రిల్ 21 వ తేదీన తమదేశంలో రాజ్యాధికారాన్ని కైవశం చేసుకున్నది

మే 28వ తేదీన జరుగనున్న ఎన్నికలు జరుగకుండా, ప్రజాస్వామిక ప్రభుత్వం అధికారంలోకి రాకుండా తమ నియంతృత్వ ఆధిపత్యాన్ని నెలకొల్పడానికే సైన్యాధ్యక్షుడు కాన్‌స్టాంటైన్, సైన్యాధ్యక్షుల్లోని అభివృద్ధి నిరోధక శక్తులు ఈ తిరుగుబాటును నడిపారు

గ్రీస్ మాజీప్రధాని పపాండ్రియో నాయకత్వానగల సెంట్రల్ యూనియన్ పార్టీ నేడు గ్రీస్ ప్రజలలో పలుకుబడిగల్గిన ప్రధాన రాజకీయ సంస్థగా ఉన్నది. వచ్చే జనరల్ ఎన్నికలలో ఈ పార్టీ అధికారంలోకి రావడం భాయమనీ భావించబడుతూంది సైనికప్రభుత్వ అధికారంలోకి రావడంతోనే పపాండ్రియోతో సహా 120 మంది వామపక్ష రాజకీయ నాయకులను అరెస్టు చేసి సైనిక నిర్బంధంలో పెట్టడం చూస్తే ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని అధికారంలోకి రానీయకుండా చ్రయడమే సైనికతిరుగుబాటు లక్ష్యమని తేలిపోతున్నది

పపాండ్రియో 1965 లో ప్రధానిగా విదేశాంగ మంత్రిగా ఉన్నప్పుడు గ్రీస్ సైన్యంలోని అభివృద్ధి నిరోధకులను తొలగించడానికి, సైన్యాన్ని మితవాదశక్తుల ప్రాబల్యంనుండి తప్పించడానికి యత్నించాడు, గ్రీస్ రాజుతో సహా దేశంలోని ప్రతిపక్షాలు ఇందుకు వ్యతిరేకంగా పెద్ద అల్లకల్లోలంలేవదీశారు. చివరకు పపాండ్రియో రాజీనామా యివ్వవలసిన విషమ పరిస్థితి ఏర్పడింది

ప్రస్తుత ప్రధాని కన్‌యోన్టిక్ కనెల్లో ఇటీవల కొంతమంది సైన్యాధికారులను నిర్బంధంలోకి తీసుకొనడంతో రాచరిక, సైనిక మితవాదులు ఇదే అదనుగా తీసుకొని ఈ తిరుగుబాటును నడిపారని తెలుస్తూంది.

ఈ తిరుగుబాటులో అమెరికా గూఢచారిశాఖ పాత్ర ఉందనీ గ్రీస్ ఎన్నికలలో జాతీయ ప్రభుత్వం ఏర్పడితే, తమ నాటోకూటమి భాగస్వామిగా గ్రీస్ తమ చెప్పుచేతల్లో ఉండదనే దుష్టయోచనతో అమెరికా ఈ తిరుగుబాటును పోత్సహించిందనీ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావదా బైటపెట్టింది

గ్రీస్‌లో అప్పుడే పెద్ద ఎత్తున కమ్యూనిస్టుల పైన, వామపక్ష రాజకీయ పార్టీల పైన దారుణ నిర్బంధకాండ ప్రారంభమైంది వేలాదిని అరెస్టులు చేస్తున్నారు వాక్ సభా స్వాతంత్ర్యాలను ఇతర పౌర హక్కులను రద్దు చేస్తు గ్రీస్ రాజు కాన్‌స్టాంటైన్ డిక్రీ జారీ చేశాడు

ఆ యా దేశాల అభివృద్ధి నిరోధక శక్తులద్వారా వివిధ దేశాలలోగల వామపక్ష శక్తులతో కూడిన జాతీయ ప్రభుత్వాలను ప్రజా స్వామ్యాన్ని కూలదోసి తన కీలుబొమ్మ ప్రభుత్వాలను నెలకొల్పి, తమ పెత్తనాన్ని తమ దోపిడీని కొనసాగించుకోవడమే అమెరికా సామ్రాజ్యవాదుల దుష్టవాంఛ ఈ దుష్టవాంఛకే నేడు తాత్కాలికంగా గ్రీస్ ప్రజా స్వామ్యం బలియైంది గ్రీసు దేశభక్తులు జైళ్ళకు తుపాకులకు ఎర చేయ బడుతున్నారు.

అయితే గ్రీస్ ప్రజల స్వాతంత్ర్య కాంక్షను అమెరికా సామ్రాజ్యవాదులు వారి తాబేదార్లు ఎన్నాళ్లో అణచిఉండం సాధ్యంకాదు

తమ జాతీయ స్వాతంత్ర్య రక్షణకు గ్రీస్ దేశభక్తులు అప్పుడే పిలుపునిచ్చారు. స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను కోరే ప్రపంచ ప్రజలందరూ గ్రీస్ స్వాతంత్ర్య వీరుల పక్షానే నిలబడతారు.

భారత – చైనా సరిహద్దు సమస్యపై

# తాము ఎంత పిడివాదవాదిలో దిగబడ్డారో ఇప్పుడైనా మార్క్సిస్టు నాయకులు పునరాలోచించు కుంటారా ?

భారత-చైనా సరిహద్దు సమస్య కమ్యూనిస్టుపార్టీ అంతర్గత కల్లోలానికి పెద్ద కారణమయింది. ఆ సమస్యకు సంబంధించి నిజానిజాలు కొంత సరిచేసినట్లయితే బాగుంటుంది.

1960 లో మార్కోలో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభకు చైనా, భారత దేశ ప్రతినిధివర్గాలు గూడా హాజరైనాయి. తీర్మానాన్ని తయారుచేసే ఉపసంఘంలో గూడా ఈ రెండు దేశాల ప్రతినిధులూ వున్నారు

ఆ మహాసభకు మనదేశ ప్రతినిధివర్గంలో పాల్గొన్నవారు కామ్రేడ్ అజయ్‌ఘోష్, డాంగే, నంబూద్రిపాద్, భూపేష్‌గుప్తా, రామమూర్తి. ఆ సంవత్సరంలో భారత ప్రతినిధి వర్గం తరపున కామ్రేడ్ అజయ్ మాట్లాడారు. ఆయన ఉపన్యాసం ప్రతినిధివర్గంలోని అయిదుగురి ఆమోదంతో యిచ్చింది. ఆ ఉపన్యాసంలో భారత - చైనా సరిహద్దు సమస్యపై చెప్పిన విషయాలు తరవండి.

### ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సభలో భారత ప్రతినిధివర్గ నివేదిక

"మాకు సంబంధించినంతవరకూ ఈ మహాసభలో ప్రధాన సమస్య రెండు ప్రభుత్వాలూ చెప్పుకొనే సరిహద్దుహక్కుల మంచి చెడ్డల్ని గురించికాదు, మాకు ప్రధాన సమస్యలు రెండే రెండు. ఒక సోషలిస్టు ప్రభుత్వం శాంతి మండలంలోవున్న అత్యంత ప్రాధాన్యత వహించే ఒక సోషలిసేతర ప్రభుత్వం యొక్క ఏ పైఖరి అవలంబించాలనేది ఒకటి. రెండు దేశాల కమ్యూనిస్టు పార్టీల మధ్య సంబంధాలు ఏ సూత్రాల మీద ఆధారపడి వుండాలనేది రెండవది. ఒక దేశంయొక్క సరిహద్దు సమస్య ప్రజల్లో అన్ని వర్గాల్లోనూ ఉద్రేకాలు రేకెత్తించే సమస్య అని ప్రతి ఒక్కరికీ తెలుసు. అయినా ఒకవేళ భారతదేశం సామ్రాజ్యవాదులకు స్థావరంగా తయారై వుంటే గాని, లేదా భారతప్రభుత్వం మెక్‌మాహన్ రేఖను దక్షిణంగా వున్న భూభాగాన్ని వుపయోగించి చైనామీద దూకుడుగా వ్యవహరిస్తూ వుంటేగాని కామ్రేడ్ చౌ ఎన్ లై లేఖలో చెప్పిన విషయాన్ని అర్థం చేసుకోగూడదు. సమర్థింపదగునూడదు. కాని పరిస్థితి అదిగాదు, కాబట్టి సరిహద్దు సమస్యను గురించి ఆలోచించేప్పుడు చైనా కామ్రేడ్స్ సోషలిస్టుశిబిరం యొక్క మొత్తం ప్రయోజనానికీ, శాంతిమండలం ఐక్యతకూ తగిన ప్రాధాన్యత యివ్వి వుండవలసిందని మేము అభిప్రాయపడుతున్నాం"

.....

"చైనీస్ కామ్రేడ్స్ శాంతియుతసహజీవనం కోసం నిలబడతారని మాకు పూర్తివిశ్వాసం వుంది. కాని శాంతియుత సహజీవన విధానం సామ్రాజ్యవాదులో కలుగు గట్టిన దురాహం స్నేహపూరిత సహకారం జరుపడంగా తరవున కామ్రేడ్ కృష్ణన్ హెచ్చరించిన విషయం అందరికీ తెలుసు. కాని ఈ సమస్య అలాంటిదే గాదు. ఇక్కడ ఒక సోషలిస్టు దేశమూ - శాంతిరంగంలోని మరొక పెట్టుబడిదారీ దేశమూ, ఈ రెండికీ మధ్య తలెత్తిన సమస్య. భారత దేశానికి వ్యతిరేకంగా చైనా దురాక్రమణను సిద్ధం కావటంలేదు భారత దేశం చైనామీద వాడికీ ప్రయత్నించటంలేదు. చైనాతో సహా సోషలిస్టు శిబిరం మొత్తం ప్రయోజనాల దృష్ట్యా శాంతి మండలం ఐక్యత శాంతి లక్ష్యం యొక్క ప్రయోజనాల దృష్ట్యా ఈ సంక్షోభాన్ని తగ్గించేయటమూ, అలాగే చైనా లలోకలా పెద్దదైన ఒక దేశానికి సోషలిస్టు ప్రపంచానికీమధ్య గండికొట్టబడకుండా వున్నాయి. ఇదంతా సోషలిస్టు శిబిరం మొత్తం సోవియట్ యూనియన్‌ను అభినందించవలసి వుంది."

### చైనా నాయకత్వ పిడివాద ధోరణి పోకడ

ఈ సమస్యపై చైనా నాయకుల వైఖరి ఎంత అవకాశవాదంతో కూడివుంటే అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ ఉద్యమం నలుమూలలు భారత కమ్యూనిస్టుపార్టీ విభజనకు ప్రోత్సహించి తన పిడివాద పోకడలతో భారతదేశాన్ని ఎలా వ్యవహరించిందో దిగువ విషయాల వల్ల తెలుస్తుంది.

"అంతర్జాతీయ సమస్యలపైన ప్రధాన మంత్రి నెహ్రూ నాయకత్వాన భారత ప్రభుత్వం భారత ప్రజల వాంఛను ప్రతిబింబిస్తూ యుద్ధాన్ని వలన విధానాన్ని వ్యతిరేకించటంలోనూ, శాంతిని పరిరక్షించటంలోనూ, చైనా సోవియట్ రష్యా సోషలిస్టు దేశాలతో స్నేహం నెరపే విదేశాంగ విధానాన్ని అనుసరించటంలోనూ, అమెరికన్ సామ్రాజ్యవాదుల మిలిటరీ కూటములలో చేర నిరాకరించటంలోనూ ప్రశంసనీయమైన ప్రముఖమైనపాత్ర నిర్వహిస్తోంది కాని కొన్ని చారిత్రక కారణాలవల్ల భారత బడా బూర్జువా వర్గం బ్రిటిష్ వలస పాలకుల వారసత్వాన్ని అందిపుచ్చుకు నికొన్ని అంశాలను నిలబెట్టేందుకు ప్రయత్నిస్తోంది.

ఇది 1959 మే 6 వ తేదీన పీపుల్స్ డైలీ వ్యాసంలోని వాక్యాలు. ఆ పుటికీ చైనా నాయకుల అభిప్రాయాలు, 1956 లో జరిగిన వారి పార్టీ కాంగ్రెసు నిర్ణయాలకు అనుగుణంగానే వున్నాయి తరువాత చైనా పార్టీ కాంగ్రెసు ఇంతవరకూ జరగలేదు. కాని చైనా నాయకత్వం ఈ అభిప్రాయాలనుండి చాలా దూరం పోయింది.

1961 విజయవాడ మహాసభవరకూ భారత కమ్యూనిస్టుపార్టీని పిడివాదులూ ఈ అభిప్రాయాలతోనే వున్నారు. 1962 అక్టోబరు 27 నాటికి చైనా నాయకులు అభిప్రాయాలు మారుతున్నాయి. పై తేదీన పీపుల్స్‌డైలీ ఇలా వ్రాసింది:

"భారత స్వాతంత్ర్య ప్రకటనానంతరం భారత పాలకవర్గాలు నెహ్రూ నాయకత్వాన బ్రిటిష్ వలసపాలకుల వారసత్వం పొంది వాటిని పరిరక్షించేందుకు ప్రయత్నించాయి. వారి జాతీయ దురహంకార పన్థకు వారాన్ని అనుసరించటంలో అరోజురోజు బాహాటంగా బయటపడ సాగింది"

1959 మే నెలలో నెహ్రూ తాత్కాలిక పరిశీలనవల్ల చైనా నాయకులకు తేలిన సారాంశం బడా పెటుబడిదారులకు బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో సంబంధాలున్నాయని ప్రధాన మంత్రి నెహ్రూ నాయకత్వాన భారత ప్రభుత్వం సామ్రాజ్యవాద వ్యతిరేకమూ, యుద్ధవ్యతిరేకమూ, శాంతి పరిరక్షణలోనేవుంటే చైనా సోవియట్ దేశాలతో మైత్రీ విధానాన్ని అనుసరిస్తోంది 1962 అక్టోబరులో తరిగి తాత్కాలిక పరిశీలనచేస్తే స్వాతంత్ర్య ప్రకటనానంతరం బ్రిటిష్ సామ్రాజ్యవాదులు గులాముగా పనిచేస్తున్నట్లు తేలింది. బహుశా ఆ తేదీనుండి భారత కమ్యూనిస్టుపార్టీలోని పదేపదులు కూడా పరిస్థితిని ఎలా వ్యవహరించింది దిగువ విషయాల వల్ల తెలుస్తుంది.

### సముచితమైన ప్రకటన

ఈ ప్రకటన మీద చైనా విమర్శనను గురించి కామ్రేడ్ అజయ్ ఈ విధంగా చెప్పారు.

"టాస్ ప్రకటన పూర్తిగా సరయినదేనని నేనేకంఠోక్తిగా అన్నాను. సమయోచిత మయిందేనని మేము భావిస్తున్నాం. సోషలిస్టు శిబిరానికి వ్యతిరేకంగా భారతప్రజల స్నేహాన్ని పెంచాలని ప్రయత్నించే వారి ఆట కట్టించేందుకు అది సహాయ పడింది.

"ఒక సోషలిస్టు దేశానికి ఒక పెట్టుబడిదారీ దేశానికీ సంబంధించిన బలాబలమధ్య జరిగిన సంఘటన గనుక సోవియట్ యూనియన్ ఒక సోషలిస్టుదేశం అయివుండీగూడా తన విధానాన్ని పైకి బుచ్చి వుండవలసిందిగానీ, సంప్రదింపుల ద్వారా పరిష్కారాన్ని సూచించి వుండవలసిందిగానీ. చైనా తు పూర్తిగా సమర్థిస్తున్నట్టు వుండవలసిందనీ కొందరు కామ్రేడ్స్ ఆలోచిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ విషయంలో మేము ఏకీభవించలేం. చైనామీద అమెరికా దండయాత్ర ఏర్పడ్డప్పుడు చైనామీదదాడి సోవియట్‌మీద దాడిగా ఎరిగజేస్తామని సోవియట్ ప్రభుత్వం తరవున కామ్రేడ్ కృష్ణన్ హెచ్చరించినటులో ఎంతో సమంజసముగుంది మీకూ."

### టాస్ ప్రకటనపై చైనా గాలిమురూరం

ఆ నాడు భారత చైనా సంఘర్షణలపై సోవియట్ వార్తాసంస్థ టాస్ ఒక ప్రకటన చేస్తే దానిమీద చైనా పెద్ద దుమారం లేవనెత్తింది. దాన్నిగూడా ప్రస్తావించి కామ్రేడ్ అజయ్ మన ప్రతినిధివర్గం తరవున అభిప్రాయం చెప్పాడు. టాస్ ప్రకటనలో యిలా వుంది:

"చైనా భారత సరిహద్దు మీద జరిగిన సంఘటనకు విచారం వెలిబుచ్చక తప్పదు. సోవియట్ యూనియన్ చైనా భారత దేశాలు రెండింటితోనూ, స్నేహ సంబంధాలు కలిగి వుంది, చైనా సోవియట్ పొరుగు, కార్మికవర్గ అంతర్జాతీయత అనే ఉత్తమ ప్రాతిపదికమీద ఆధారపడ్డ అనివార్యమైన సౌభ్రాతృత్వ స్నేహ సంబంధాలతో సరిపరిచబడివున్నారు. శాంతియుత సహజీవన సూత్రాలకు అనుగుణ్యంగా భారత సోవియట్ దేశాల మధ్య స్నేహ సంబంధాలు బలపడుతూ వస్తున్నాయి. ఇటీవల చైనా కమ్యూనిస్టుపార్టీ ఈ కర్తవ్యం యొక్క ప్రాధాన్యతను తక్కువ చేసేందుకు నిలబడే కక్షులకిచ్చి బలం చేకూర్చి అంటనా చేసింది. భారతదేశంలో తన సంబంధాల విషయంలో శాంతిమండలంలోకి బలం చేకూర్చే విధంగా ప్రవర్తించలేదని మా అభిప్రాయం. పై పెచ్చు వారిపైఖరి శాంతి మండలాన్ని బలహీనపరిచింది

టాస్ ప్రకటనపై చైనా గాలిమురూరం

ఆ నాడు భారత చైనా సంఘర్షణలపై సోవియట్ వార్తాసంస్థ టాస్ ఒక ప్రకటన చేస్తే దానిమీద చైనా పెద్ద దుమారం లేవనెత్తింది. దాన్నిగూడా ప్రస్తావించి కామ్రేడ్ అజయ్ మన ప్రతినిధివర్గం తరవున అభిప్రాయం చెప్పాడు. టాస్ ప్రకటనలో యిలా వుంది:

"చైనా భారత సరిహద్దు మీద జరిగిన సంఘటనకు విచారం వెలిబుచ్చక తప్పదు. సోవియట్ యూనియన్ చైనా భారత దేశాలు రెండింటితోనూ, స్నేహ సంబంధాలు కలిగి వుంది, చైనా సోవియట్ పొరుగు, కార్మికవర్గ అంతర్జాతీయత అనే ఉత్తమ ప్రాతిపదికమీద ఆధారపడ్డ అనివార్యమైన సౌభ్రాతృత్వ స్నేహ సంబంధాలతో సరిపరిచబడివున్నారు. శాంతియుత సహజీవన సూత్రాలకు అనుగుణ్యంగా భారత సోవియట్ దేశాల మధ్య స్నేహ సంబంధాలు బలపడుతూ వస్తున్నాయి. ఇటీవల చైనా కమ్యూనిస్టుపార్టీ ఈ కర్తవ్యం యొక్క ప్రాధాన్యతను తక్కువ చేసేందుకు నిలబడే కక్షులకిచ్చి బలం చేకూర్చి అంటనా చేసింది. భారతదేశంలో తన సంబంధాల విషయంలో శాంతిమండలంలోకి బలం చేకూర్చే విధంగా ప్రవర్తించలేదని మా అభిప్రాయం. పై పెచ్చు వారిపైఖరి శాంతి మండలాన్ని బలహీనపరిచింది

"ఇటీవల చైనా కమ్యూనిస్టుపార్టీ ఈ కర్తవ్యం యొక్క ప్రాధాన్యతను తక్కువ చేసేందుకు నిలబడే కక్షులకిచ్చి బలం చేకూర్చి అంటనా చేసింది. భారతదేశంలో తన సంబంధాల విషయంలో శాంతిమండలంలోకి బలం చేకూర్చే విధంగా ప్రవర్తించలేదని మా అభిప్రాయం. పై పెచ్చు వారిపైఖరి శాంతి మండలాన్ని బలహీనపరిచింది

### సముచితమైన ప్రకటన

ఈ ప్రకటన మీద చైనా విమర్శనను గురించి కామ్రేడ్ అజయ్ ఈ విధంగా చెప్పారు.

"టాస్ ప్రకటన పూర్తిగా సరయినదేనని నేనేకంఠోక్తిగా అన్నాను. సమయోచిత మయిందేనని మేము భావిస్తున్నాం. సోషలిస్టు శిబిరానికి వ్యతిరేకంగా భారతప్రజల స్నేహాన్ని పెంచాలని ప్రయత్నించే వారి ఆట కట్టించేందుకు అది సహాయ పడింది.

"ఒక సోషలిస్టు దేశానికి ఒక పెట్టుబడిదారీ దేశానికీ సంబంధించిన బలాబలమధ్య జరిగిన సంఘటన గనుక సోవియట్ యూనియన్ ఒక సోషలిస్టుదేశం అయివుండీగూడా తన విధానాన్ని పైకి బుచ్చి వుండవలసిందిగానీ, సంప్రదింపుల ద్వారా పరిష్కారాన్ని సూచించి వుండవలసిందిగానీ. చైనా తు పూర్తిగా సమర్థిస్తున్నట్టు వుండవలసిందనీ కొందరు కామ్రేడ్స్ ఆలోచిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ విషయంలో మేము ఏకీభవించలేం. చైనామీద అమెరికా దండయాత్ర ఏర్పడ్డప్పుడు చైనామీదదాడి సోవియట్‌మీద దాడిగా ఎరిగజేస్తామని సోవియట్ ప్రభుత్వం తరవున కామ్రేడ్ కృష్ణన్ హెచ్చరించినటులో ఎంతో సమంజసముగుంది మీకూ."

### చైనా పార్టీకి భారత కమ్యూనిస్టు వారి లేఖలు

ఓకనెక్కేదాకా వోడ మల్లన్న, ఒడ్డు దిరిగితర్వాత బోడి మల్లన్న, అనటు సమయానుకూలంగా వర్తించటం. 1959 ఆగస్టు 20 వ తేదీన భారతకమ్యూనిస్టుపార్టీ తరవున చైనాపార్టీకి లేఖవ్రాస్తూ "ప్రస్తుత విభేదాలు కొనసాగటం గానీ, అవి తీవ్రతరం కావటంగాని భారత

(మిగతా 6 వ పేజీలో)

అధ్యక్షుడు కేనెడీ ప్రకటన అమెరికా సైనిక దుర్చర్యలకు వ్యతిరేకంగా చేసే పోరాటంలో చైనా ప్రజల తెంతో ఉపయోగపడింది. అమెరికన్ పాలకవర్గాల కిది గట్టి హెచ్చరిక." 1958 సెప్టెంబరు 11వ తేదీన చైనాపార్టీ పత్రిక తెన్మిన్ జిహోవ్ వ్రాసిన మాటలు.

"మార్క్సిజమూ-లెనినిజమూ, అంతర్జాతీయతా సూత్రాలకు మీరు చూపిన ఎనలేని గౌరవం మమ్మల్ని ముగ్ధుల్ని చేసింది.

మా కామ్రేడ్స్ అందరి తరపున చైనా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల తరపున మీకు సుహృద్భావ అభినందనలు తెలియచేస్తున్నాను. తైవాన్‌లో జరుగుతున్న ఘటనలు చైనా అమెరికాలమధ్య యుద్ధంగానీ కిమ్మీస్ సోవియట్ యూనియన్ తన సర్వశక్తులనూ సమీకరించి మాకు సహాయ పడుతుందని మాకు పూర్తి నమ్మకం కలిగింది. అమెరికాలో మేము చేసే పోరాటంలో ఇదివరకే సోవియట్ యూనియన్ నుండి అపారమైన సహాయాన్ని పొందుతున్నాం."

ఇది 1958 అక్టోబరు 15 వ తేదీన చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ తరపున మావో సంతకంతో సోవియట్ పార్టీకివ్రాసిన లేఖలోని వాక్యాలు.

1963 సెప్టెంబరు 1 వ తేదీన చైనా ప్రతినిధి ప్రతినిధి దిగువ ప్రకటన దీనికి పోల్చి చూడండి.

"1958 లో తైవాన్ సింయాంలో అమెరికన్ సామ్రాజ్యవాదుల నాయుధ సంఘర్షణను దెప్పుకోవడంలో చైనా పొందిన విజయానికి సోవియట్ అణు ఆయుధ శక్తియూ కారణమన్న సోవియట్ అంతరంగే అంతరంగే అవ్వాస్తవం. తైవాన్ సింయాంతం ప్రాంతంలో పరిస్థితి తీవ్రంగా వున్నా, అణు యుద్ధంగా మారే అవకాశం ఉన్నప్పటికీ సోవియట్ అణు ఆయుధాల అవసరమూ చైనాకు కలగలేదు. సోవియట్ నాయకులకు ఇదంతా స్పష్టమైన తర్వాతనే చైనా కు మద్దతు నిస్తామని ముందుకు వచ్చారు"

### చైనా పార్టీకి భారత కమ్యూనిస్టు వారి లేఖలు

ఓకనెక్కేదాకా వోడ మల్లన్న, ఒడ్డు దిరిగితర్వాత బోడి మల్లన్న, అనటు సమయానుకూలంగా వర్తించటం. 1959 ఆగస్టు 20 వ తేదీన భారతకమ్యూనిస్టుపార్టీ తరపున చైనాపార్టీకి లేఖవ్రాస్తూ "ప్రస్తుత విభేదాలు కొనసాగటం గానీ, అవి తీవ్రతరం కావటంగాని భారత

(మిగతా 6 వ పేజీలో)

## బీహారు ఆర్థికవ్యవస్థ పటిష్టతకు కమ్యూనిస్టుపార్టీ సూచనలు

పాట్నా, ఏప్రిల్ 24

బీహారు శాసనసభలని రద్దు చేయాలని కేంద్రానికి చెప్పిందవలసిన అవ్సరాలకు వడ్డీలపై మారిటోరియం ప్రకటించాలని బీహార్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.

ప్రస్తుతం రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభానికి పరిష్కారమార్గం కనుగొనడానికి కమ్యూనిస్టుపార్టీ అనేక సూచనలు చేసింది. వాటిలో ఇవికొన్ని.

బీహార్‌లో ఇంతకుముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొన్న ఓవర్ డ్రాఫ్టులను రుణాలు క్రిందికి మార్చవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

రాష్ట్ర ప్రభుత్వ వనరులను పంచడానికి రాష్ట్రాలలోపొందుపరుచుకుంటూ అనేకసూచనలు చేసింది. బి. డి. వో తదితర అలంకార ప్రాయమైన ఉద్యోగాలను రద్దు చేయడం, అక్కడ పోలీసు దళాన్ని రద్దు చేయడం, కొత్త మోటారు కార్లను కొనడం ఆపివేయడం వివిధ ప్రాజెక్టులలో కంట్రాక్టు పద్ధతికి స్వస్తి చెప్పడం ఈ సూచనలలోవున్నవి.

ధనిక వర్గాలపై పడించే పన్నులలో కనుగు సర్చార్జీని నిషేధించాలని సూచించి, బడా పారిశ్రామికులకిచ్చే నష్ట పరిహారంలోచ్చే చెల్లింపులను రద్దు చేయాలని కోరింది. బీహారు మిశ్రమ మంత్రి వర్గంలో కమ్యూనిస్టు పార్టీ భాగస్వాములున్న విషయం పాఠకులకు విదితమే.

## హోస్పేటలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకే మైసూరు సంకల్పం

### శ్రీ నిజలింగప్ప వెల్లడి

కలకత్తా, ఏప్రిల్ 24

హోస్పేటలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పాలని మైసూరు రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ నిజలింగప్ప నిన్న సాయంత్రం ఇక్కడ ఒక పత్రికా సమావేశంలో మాటాడుతూ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి హోస్పేట ఉత్తమమైన ప్రదేశమన్నారు ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయానికి రాకపోయినప్పటికీ, "మా వరకూ మేము హోస్పేటలో ఉక్కుఫ్యాక్టరీనెలకొల్పాలని భావిస్తున్నాం" అని అన్నారు.

ఈ ఉక్కు ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం స్వంతంగా గానీ లేదా ప్రయివేటు పారిశ్రామిక సేత్తలతో కలిసిగానీ నిర్మించాలని భావిస్తున్నట్లు చెప్పారు.

పారిశ్రామిక విధాన తీర్మానం చాలా కాలం క్రితంఆమోదించబడినదేనని. ప్రస్తుత అవసరాలకు అనుగుణ్యంగా దానిని సవరించాలనీ ఆయన స్పష్టత చేశారు.

## వియత్నాం యుద్ధ నేరస్తుల విచారణ

### డిగోల్ ఆక్షేపణకుకారణాలు

పారిస్, ఏప్రిల్ 23

వియత్నాం యుద్ధ నేరస్తుల విచారణ న్యాయాస్థాన సమ్మతం కోరు కాబట్టి అది పారిస్‌లో జరగరాదని అధ్యక్షుడు డిగోల్ నేడన్నారు.

బ్రిటిష్, పెంచి తత్వవేత్తలు బెర్ట్రాండ్ రస్సెల్, జీన్-పాల్‌సార్త్రేలు న్యాయవిచారణ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారు.

వియత్నాంలో అమెరికా దళాలను విరమింపజేయడానికి ఏర్పడ్డ ట్రిబ్యునల్ హాయ్‌కిటా యల్లోని ఒక థియేటర్‌లో ఏప్రిల్ 21 న విచారణ ప్రారంభించనున్నది.

ట్రిబ్యునల్ చైర్మన్ అయిన యుగోస్లావియా రచయిత వ్లాడిమిర్ డెడిజర్ ప్రెంచి ప్రభుత్వం వీసా నిరాకరించింది. దీనిపై సార్త్రే డిగోల్‌కు లేఖ వ్రాయగా దానికి డిగోల్ ఎలా సమాధానమిచ్చారు.

డిగోల్ సమాధానంలో ఇంకా ఇలా వుంది:

"ఈ విషయంలో వ్యక్తుల భావ ప్రకటనా స్వాతంత్ర్యాన్ని అరికడుతున్నామనే సమస్యే లేదు పైగా ఈ వ్యక్తుల అభిప్రాయంతో ఫ్రెంచి ప్రభుత్వం ఏకీభవిస్తున్నది.

అయితే ఎన్ని అభిప్రాయభేదాలున్నప్పటికీ, సంప్రదాయ పద

# విద్యుచ్ఛక్తి, ఎరువుల ధరల హెచ్చింపు అధికోత్పత్తికి నష్టం

## ప్రభుత్వ దుర్విధానాలపై కరీంనగర్ జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ చొక్కారావు ఖండన

కరీంనగర్, ఏప్రిల్ 22

కరీంనగర్ జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ పి. చొక్కారావు ఇలా ప్రకటిస్తున్నారు.

"ఈ మధ్య ప్రభుత్వం వ్యవసాయ అవసరాలకు వినియోగించే విద్యుచ్ఛక్తి రేటును యూనిట్ ఒకటికి 9 పైసల నుండి 12 పైసల వరకు పెంచింది. అదే విధంగా ఎరువుల ధరలు బస్తా 1 కి గతంలోని ధరలకన్నా 9నుండి10 రూపాయల వరకు పెంచింది. ఒకవైపు వ్యవసాయదారు రోజువారీగా పెరుగుతున్న కొనుగోలు వస్తువుల ధరలతోను, రెండవవైపు వ్యవసాయ పెట్టుబడులు పిచ్చిరీతిలో పెరిగాయి. వ్యవసాయములో లాభాలు లేక దివాలాతీసి అప్పులపాలై నానాబాధలు పడుచు ఎట్టూళ్లు విడిచి పట్టణాలలో వ్యవసాయేతర వృత్తులు చేయుచు కాలముగడుపుచున్న ఈ పరిస్థితులలో పై విధముగా ఎరువుల మరియు విద్యుచ్ఛక్తి ధరలను పెంచడము, మూలిగుచున్న నక్కపై తాటిపండు పడ్డ విధముగా యున్నది. రైతులు తిండిగింజల కొరకు సతమతమవుచున్న సమయంలో ఈవిధమైన ధరలను మోపటం చాలా నష్టదాయకమైనదిగా, నిరుత్సాహము కలిగించే దిగావున్నదని చెప్పవలసివస్తున్నది ప్రభుత్వం వీటిపై వెంటనే విచారించి పెంచిన ధరలను తగ్గించాలనీ, రైతులకు అధికోత్పత్తిపెంచడానికి ప్రోత్సాహము కలిగించే విధముగా తగుసౌకర్యాలు కలిగించాలని కోరుచున్నాము."

## వి. ఎల్. డబ్ల్యు. ల రిక్రూటింగ్ మెంట్ తగదని విజ్ఞప్తి

ఏలూరు, ఏప్రిల్ 20

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఈ నెల 20 తేదీన వసిష్ఠ నదిపై వంతెనకు ప్రారంభోత్సవం జరుపుటకు వచ్చిన సందర్భంలో, పశ్చిమగోదావరి జిల్లా విలేజ్ లెవల్ వర్కర్సు, గ్రామ సేవకుల ఆసోసియేషన్ వారు ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు.

విలేజ్ లెవల్ వర్కర్సును రిక్రూట్ చేయడానికైనా వున్న ప్రతిపాదనలు అసమంజసమైనవనీ, ఆ ప్రతిపాదనలను అమలు జరపడంవలన ఉద్యోగులలో అసంతృప్తి, పనిభారం పెరగడం మాత్రమే గాకుండా, ప్రజాశాంత్యుదయం కుంటుబడగలదని వారందరికీ తెలియజేశారు. కేంద్రీకృత వ్యవసాయ పథకం అమలు జరుగుతున్న పశ్చిమగోదావరిజిల్లాలో 90 మంది విలేజ్ లెవల్ వర్కర్సును రిక్రూట్ చేయాలని ప్రతిపాదించడం వలన అధికోత్పత్తి అనే లక్ష్యాన్ని సాధించడానికి ఆటంకమవుతుందని విజ్ఞప్తి చేశారు.

కేంద్రీకృత వ్యవసాయ పథకంలో మొత్తము 250 విలేజ్ లెవల్ వర్కర్సు పనిజేస్తున్నారని, ఈ పథకం అమలు సంవత్సరాలుగా నడుస్తున్నదని తెలిపారు. విలేజ్ లెవల్ వర్కర్సు రైతులకు సరైన సలహాలు ఇస్తూ సకాలంలో ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక ఔషధాలు, రుణాలు మొదలైన సౌకర్యాలు లభింపచేసే కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నారని, ఈ కార్యక్రమ నిర్వహణ రైతులకు లాభదాయకంమాత్రమే గాకుండా, అధికోత్పత్తికంతో అవసరమని అందుకు నిబ్బందిని రిక్రూట్ చేయడం తగదని వివరించారు.

నిజంగా ప్రభుత్వం పొదుపు పాటించదలచితే కేవలం తనిఖీకొరకని నిర్మించబడిన కొన్ని విస్తరణాధికారుల పదవులను రద్దు చేయవచ్చునని సూచించారు. ప్రభుత్వం సానుభూతితో ఆలోచించి ఈ రిక్రూట్ మెంటును ఆపాలని కోరారు.

ఈ విజ్ఞప్తి పత్రాన్ని అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రామాకృష్ణమూర్తి, ఇంకా కొంతమంది కార్యకర్తలు కలసి ముఖ్యమంత్రికి సమర్పించారు. (వి. వి.)

## మే 5 న ఏలూరు పట్టణ ఉపాధ్యాయసంఘ ఎన్నికలు

ఏలూరు, ఏప్రిల్ 21

ఏలూరు పట్టణ ఎలిమెంటరీ టీచర్సు ఫెడరేషన్ జనరల్‌బాడీ సమావేశము మే 5 న సాయంత్రం 3.30 గంటలకు తూర్పు వీధి గోపాలస్వామి గుడిప్ప జరుగుతుంది.

1967 సం॥ నూతన కార్యవర్గము, కౌన్సిల్ ఎన్నిక జరుపబడుతుంది. ఎన్నికలలో పోటీ చేయదలచినవారు మే 2 లోగా నామినేషన్ పత్రాలు కార్యదర్శికి అందజేయవలసియుంటుంది. సంఘ ఆర్థికస్థితి పెంచుకొనుటకుగాను, జనవరినెలలో పెరిగిన కరువుభత్యాన్ని విరాళముగా ఇవ్వవలసినదిగా కోరుతూ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎస్. ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి చక్రవర్తి ద్వారా కోరుచున్నారు. (ఆ. వి.)

## గమనిక

7.4.67 శుక్రవారంనాటి విశాలాంధ్రలో "ఉద్యోగాలు ఇప్పిస్తామని బాగ్ లింగంపల్లి అస్పత్రి ఉద్యోగుల ఆక్రమాలు అస్పత్రి వాళ్లకే ఉద్యోగాలు ఇప్పిస్తామని దాదాపు 30 నెల జీతాలు లంచాలు వసూలు చేశారనిపుంది. 3000 ఆనవలసిన చోట పాపాలాలు 30000 అని ఎత్తింది. దీనిని గమనించగలరు. సం॥

## ఐ. ఎల్. టి. డి. వర్కర్స్ యూనియన్ గొల్లపూడి బ్రాంచి మహాసభ

విజయవాడ, ఏప్రిల్ 20

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి. డి కంపెనీ వర్కర్స్ యూనియన్ గొల్లపూడి బ్రాంచి మహాసభ ఏప్రిల్ 20 వ తేదీన ఎ. కె. టి. యు సి నాయకులు శ్రీ జోన్యభల్ల సత్యనారాయణగారి అధ్యక్షత జరిగింది. ఈ సభకు ఆహ్వానితులు పి. రామ బ్రాంచి నాయకులు శ్రీ పెద్దిల్ల శ్రీరాములు, గుంటూరు బ్రాంచి నాయకులు శ్రీ ఆర్. ఎల్. నరసింహారావు, యూనియన్ కార్యదర్శులలో ఒకరైన శ్రీ రాచపాలెం చంద్రశేఖర్ గారు హాజరై తమ సందేశాలు నిచ్చారు.

ఆహ్వానితులుగా వచ్చిన గొల్లపూడి బ్రాంచి నేతలు శ్రీ పెరేరామారావు తమ సందేశాన్నిచ్చారు.

శ్రీ జోన్యభల్ల, నేడు ఆహార వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి, కనుకు కాటాలు పర్యవసిస్తున్న ఈ సమయంలో కార్మికుల వేతనాలను పెంచుకోవలసిన అవసరాన్ని వివరించారు. ఈ పెంపుదలను సాధించడానికి కార్మికులమొక్క ఐక్యత అతి ప్రధానమైనదనీ, ఐక్యతా ఎచ్చినట్లు చెప్పారు. నానాటికీ పెరుగుతున్న కోర్కెల గురించి కంపెనీతో పోరాడుతున్నామని అందుకు కార్మికులంతా సన్నద్ధంగా వుండాలని శ్రీ పెద్దల్ల శ్రీరాములుగారు, హెచ్చరించారు.

అనంతరం ప్యారీకంపెనీ యూనియన్ కోశాధ్యక్షులు కార్మికుల పోరాటాలను, బలపరుస్తూ తీర్మానాలు చేశారు.

ఆర్. టి. సి. కార్మికుల న్యాయ సమ్మతమైన కోర్కెలను బలపరుస్తూ, వారికోర్కెలను అంగీకరించవలసిందిగా ప్రభుత్వానికి జీవనాడిలాంటి ఆర్. టి. సి లో సమ్మె రాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

పిమ్మట ఈ దిగువవారితో సూతన కమిటీ ఎన్నుకోబడింది.

అధ్యక్షులు జి. సుబ్బారావు, ఉపాధ్యక్షులు శ్రీ ఎం మంగయ్య, శ్రీమతి నాగరత్నం ప్రధాన కార్యదర్శి శ్రీ దేవనపల్లి యోగి, సహాయ కార్యదర్శులు శ్రీమతి శాంతమ్మ, శ్రీ సైదిన్ కోశాధికారి శ్రీ పి. జారి మరి 24 మంది సభ్యులతో కమిటీని ఎన్నుకొన్నారు.

అలాగే 11 మందిని ప్రదేశ్ యూనియన్ జనరల్ బాడీకి ప్రతినిధులుగా ఎన్నుకున్నారు.

## విజయనగరం బార్ అసోసియేషన్

విజయనగరం, ఏప్రిల్ 16

విజయనగరం బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం 1967 69 కి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది. అధ్యక్షులు శ్రీ వి. వెంకట్రావు, ఉపాధ్యక్షులు శ్రీ సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ జి. రామచంద్రరావు సంయుక్త కార్యదర్శి శ్రీ కె.వి. కృష్ణారావు

## భీమవరంలో రవ్వ, మైదా, చక్కెర బ్లాక్ మార్కెటు

భీమవరం, ఏప్రిల్ 20

భీమవరంలో సుమారు వెలనుండి కంట్రోలు రేటుకు అమ్మే గోధుమ రవ్వ, మైదా, సెనగపప్పు గోధుమలు ప్రజలకు దొరుకుటలేదు. పండదారకాన్నుపైన ఇంతకు పూర్వం నెలకు ఒకవారి 1 కిలో దొరుకుతున్న రవ్వ, మైదా, సెనగపప్పు ఇచ్చేవారు. అది కూడా ఇవ్వటంలేదు.

ముఖ్యంగా పెళ్ళిళ్ళు సందర్భంలో రవ్వ, మైదా పండదార సెనగపప్పు దొరకక భీమవరంలో ప్రజలు చాలా ఇబ్బందికి గురియగుచున్నారు. కోటాలు వచ్చినా అవి కొంతవరకు మాత్రమే సంపిణీచేసి మిగిలిన దానిని బ్లాక్‌లోకి దీర్చు తరలించుచున్నారని ప్రజలు అనుకొంటున్నారు. బ్లాక్‌లో హెచ్చురేట్లు చెల్లించితే కావలసినంతసరుకు లభించుచున్నది. సామాన్య ప్రజలు బ్లాక్‌లో హెచ్చు చేట్లకు కొనలేక ఖరీదార్యుల సందర్భంలో మాత్రా అవస్థలకు గురి అగుచున్నారు. ఎచ్చిన కోటాలు వచ్చినట్లుగానే బ్లాక్‌లోకి వెళ్ళుచున్నా అడిగినట్లు లేదనైన పద్ధతి తీసికొనుటలేదని ప్రజలు చెప్పుచుంటున్నారు.

పండదార కిలో రు. 2.50 2.25 దాకా బ్లాక్‌లో అమ్ముచున్నారు. (వి.వి.)

## పొమూరు హైస్కూలు విద్యార్థులకు బంగారు పతకాలు

పొమూరు, ఏప్రిల్ 23

కృష్ణాజిల్లా పొమూరు హైస్కూలులో ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలలో ప్రథమశ్రేణి మార్కులు సాధించిన చిరంజీవి రాజేంద్ర బహుమతికి శ్రీ కాసాబు అంజయ్య బంగారు పతకం ఏడవతరగతి పబ్లిక్ పరీక్షలో ప్రథమ శ్రేణి మార్కులు సాధించిన చిరంజీవి శ్రీకృష్ణమూర్తి "శ్రీ తమ్మా సుబ్బారెడ్డి చేతులమీదుగా పతకం బహుకరించినవి జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ రామిరెడ్డి సభాధ్యక్షత వహించగా శ్రీ బి. వి. రావు వయ్య బహుమతి ప్రదానం నాపించారు. ఇవే పోటీలలో టీచరుగా పని చేయుచున్న శ్రీ కాసాబు చంద్రశేఖరరావు తమ తండ్రి కాసాబు అంజయ్యగారి పేరు ప్రతి సంవత్సరము బంగారు పతకములను ఆగ్రశ్రేణి మార్కులు సాధించిన విద్యార్థులకు యిచ్చు నూతన సాంప్రదాయమును గత 7 సం॥ల నుండి కొనసాగించుచున్నారు.

## ఆహార ధాన్యాల వ్యాపారాన్ని జాతీయం చేయాలి

### ప్రభుత్వానికి ప్రజా సోషలిస్టు పార్టీ విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 19

ఆహారధాన్యాల, తదితర అత్యవసర సరుకుల వ్యాపారాన్ని ప్రభుత్వం వాటిని చేజారిపోకుండా నిర్వహించాలని లేకపోతే దళారీమారెట్లలో అరికట్టడం సాధ్యంకాదని ఆంధ్రప్రదేశ్ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

కార్యవర్గం ఇన్చార్జి శ్రీ రాజా జనార్దనరావు అధ్యక్షతన సమావేశమైంది.

చౌక ధాన్యం డిపోలలో బియ్యం లేనందువల్ల అనేక చోట్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తీర్మానంలో పేర్కొన్నారు. తీర్మానం ప్రకారం ఆహార ధాన్యాల వ్యాపారాన్ని జాతీయం చేయాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు.

## జయపూర్‌లో రాహుల్ జీ వర్ధంతి సభ

కోరాపుట్, ఏప్రిల్ 20

శ్రీ హరీష్‌బట్టి ఆహ్వానంతో జయపూర్, హేమగిరి పాఠశాలలో పండిత హరిహర మిశ్ర అధ్యక్షతను మహాపండిత రాహుల్ సాంకృత్యాయన్ వర్ధంతి సభ ఏప్రిల్ 14 న జరిగింది. విక్రమదేవ్ కాలేజి అధ్యాపకులందరుకూడా యిందులో పాల్గొన్నారు. ఒరియా అధ్యాపకులు, శ్రేష్ఠపండిత హైస్కూలు అధ్యాపకులు శ్రీ రాంచాంది. మహా పండిత రాహుల్‌జీ సత్య మానవ దర్శనీకరణకి జోహార్లు అర్పిస్తూ ప్రస్తుత దేశస్థితిలో మానవతావాదం పరివ్యాప్తం కావాలని పునర్నిర్మించారు. "జీవన్" సంపాదకుడు "సంధాన్" సంపాదకులు తదితరులుకూడా మాట్లాడారు. శ్రీ బృందావన బిహారీతో కృషితో శ్రీ బట్టక మిశ్రన్ ఏం. ఎల్.ఏ. సభానిత్యంలో అధ్యాత్మ బిహారంగ సభ జరిగింది. పలువురు ఈ సభలో రాహుల్ కి జోహార్లు అర్పిస్తూ మాట్లాడారు.

## సంగళ్లారుపేటలో కళోత్సవాలు

నూజివీడు, ఏప్రిల్ 20

నెలూజిల్లా నూజివీడులో 1965 జూన్ నెల రెండవ వారంలో కళా సంగమం (రిజిస్టర్ డ్ సంస్థ) నిర్వహించిన కళోత్సవాలు ప్రజల ప్రశంసలు పొందినవి. ఈ సంవత్సరం కూడా ఈ కళోత్సవాలు నిర్వహించాలని తీర్మానించారు. ఎన్. టి. ఆర్. ఎల్. టి. ఎల్. ఎల్. ఎ. ఎల్. ఎ. ఎ. ఎ

## షాపు గుమాస్తాలకు 50% జీతం హెచ్చింపుకై విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 22

గత డిసెంబరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ దుకాణా ఉద్యోగుల మహాసభ తీర్మానాను సారం షాపు గుమాస్తాల జీతాన్ని 50 శాతం పెంచాలని యజమానులను కోరుతూ ప్రదేశ్ షాపు గుమాస్తాల సంఘ కార్యదర్శి శ్రీ వి. వాసుదేవ్ ఒక ప్రకటన చేశారు.

# రేడియో

బుధవారం — ఏప్రిల్ 26
శక 1889 ★ వైశాఖ 6

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. శుభోదయం-ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; హై. రిలే. 6.40 ఆం.వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారు దరలు. 6.55 విరామ సంగీతం; 7.00 తె. వా; 7.15 హై. వలె. 7.45 హిందీ పాఠము. 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 హై. వలె 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 మహిళాసమాజం. హై రిలే, 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; హై రిలే; 6.00 ఆం. వా; 6.05 ప్రా. వా; 6.15 వాద్యబృందం; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 పంటసీమలు; 7.00 తెవా; 7.15 హై; వలె; 7.30 12వ ఆకాశవాణి సాహిత్యసమాలోహ; 8.00 నాటికి నేడు 8.30 చిత్రతరంగిణి; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 ఢిల్లీనుండి రిలే; 10.00 అమృతవర్షిణి; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

### హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం-మంగళధ్వని; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 శాంతా చక్రవర్తి; 7.45 భక్తియ సంగీత్; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 విమలా చంద్రముఖర్జీ; 9.00ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: వి. రిలే; 1.00 మహిళా సమాజం; 1.30 ఆం. వా; 1.40 చిత్రసీమ. 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 కుటుంబ నియంత్రణపై ఒగ్గకర; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ప్రాం. వా.-ఉర్దూ; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యావసాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 పెలుగుబాట; 7.30 నాటకానికి ఇతర నాటక రచనా ప్రక్రియలకు మధ్యనుముగా రేడియో 12 వ ఆకాశవాణి సాహిత్య సమాలోహ సందర్భమున చర్చ; 8.00 నాటిక వి. రిలే; 8.30 షేక్ సుభాన్ సాహెబ్; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 ఢిల్లీ రిలే; 9.45 శాంతా చక్రవర్తి; 10.30 ఆం. వా. 10.35 హిం. వా; 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

### కడప

333.3 మీ. (900 కిలోసై)

సా॥ 5.30 నుండి రాత్రి 11.40 వరకు శనివారములు మాత్రం
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

### విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసై.)

సా॥ 5.30 నుండి రా॥ 10 40 వరకు

### హైద్రాబాద్ - (బి)

283 మీ (1060 కిలోసై.)

మధ్యాహ్నం: 2.00 చిత్రఖిచిడీ; 2.10 ఉ. వా; 2.20 సుగం సంగీత్; 2.30 విమలా చంద్రముఖర్జీ; 2.50 సుగం సంగీత్. 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 కన్నడ లోతలకు; 8.30 8.15 మరాఠీ లోతలు; 8.30 అనౌన్సర్ హౌన్సేన్‌ఖాన్; 9.00 ఫుజల్; 9.15ఉ. వా; 9.30 ఉర్దూవార్తలు; 10.00ప్రసారసమాప్తి.

### మద్రాసు - (బి)

411.3 మి. (1420 కిలోసై)

దుకు సుం: 6.00 వందేమాతరం, మంగళధ్వని. 6.40 అం.వా; 6.45 మ. ఎ. వలె; ఇ/రిలె. వా; 7.15 సంగీత మంజరి; 7.30 వ ఎ. వలె; 8.00 ఆం. వా; 8.15 సార సమాప్తి.

మధ్యాహ్నం: ప్రాంతీయ తెయిదినగ్; 1.00 ఆంగ్లం; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

(5.30 నుండి 6.40 వ॥ 60.93 మీ.బాండ్)

సాయంత్రం.5.30 ఆంగ్లం;6.00ఆం.వా. 6.15 ప్రాంతీయ తెయిదినగ్; 6.15 విరామ సంగీతం; 6.20 స్థానికప్రకటనలు; 6.45 మ. ఎ వలె; 7.00 తె. వా; 7.15 చిత్రగానం; 7.30 ఫీ. రిలే. 8.00 నాటికి నేడు; 8.30 వాద్యగోష్ఠి; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 ఆంగ్లం; 10.00 ఫారినెట; 10.30 ఆం. వా; 10.35 హిం. వా; 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

# ముఖ్యమంత్రుల సమావేశంలో ఆహార సమస్యపై ప్రతిష్టంభన

రాష్ట్ర ముఖ్యమంత్రుల సభ ఆహార సమస్యపై చేసిన నిర్ణయాలు స్వల్పమైనవి; అ ప్రాముఖ్యమైనవి ఒకే రాష్ట్ర మండలాలను అలాగే ఉంచడానికి ఈ సభ నిర్ణయించింది. వాయువ్య ఆహార మండలంగా ప్రస్తుతం వ్యవహరించబడుతున్న పంజాబ్ ఉత్తరప్రదేశ్, హర్యానాల మండలాన్ని విభజించాలని నిర్ణయించింది ప్రతి రాష్ట్రం తమ రాష్ట్రంలో ధాన్యసేకరణను తీవ్రతరం చేయాలని ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ధాన్యసేకరణ విధానాన్ని స్వంతంగా రూపొందించాలనీ నిర్ణయించబడింది కేంద్ర ఆహార ధాన్యాల నిల్వలకు ఆంధ్రప్రదేశ్ అదనంగా ఆరు లక్షల టన్నుల ఆహారధాన్యాలను ఇవ్వడానికి వాగ్దానం చేసింది దీనికి బదులుగా మరో రెండు లక్షల గోధుమలు, మిలోను, కేంద్రం ఇవ్వాలి. పంజాబు, కేంద్రానికి ఆరు లక్షల టన్నుల ఆహార పదార్థాలను వాగ్దానం చేసింది.

తక్కిన అన్ని అంశాలనూ వాయిదా వేశారు, జాతీయ ఆహార బడ్జెటు సమస్యను అనలు చర్చించడం అంటూ ఉంటే - సవంబరులో చర్చిస్తారు. ఈముఖ్యమంత్రుల సభవట్ల కేంద్ర ఆహారమంత్రి జగ్జీవన్‌రామ్ సంతృప్తిని వెలిబుచ్చారు.

ముఖ్యమంత్రులంతా "జాతీయ వైఖరిని సహకార ధోరణి." ప్రదర్శించినందుకు ముఖ్యముగా, ఆయనసంతృప్తిని వెలిబుచ్చారు.

మొత్తంమీద రాష్ట్ర ముఖ్యమంత్రుల ప్రస్తుత సభ ఫలప్రదం కాలేకనే విషయం సుస్పష్టం. ఆహార సంక్షోభాన్ని ఎలా ఎదుర్కొనాలి, ఎలా తొలగించాలి అనే విషయాలనుగురించి వివరంగా ఎలాంటి పథకాన్ని రూపొందించలేదు, ఇలా మార్గదర్శకత్వం వహించకపోవడానికి చాలా కారణాలున్నాయి.

కొన్ని ఎళ్లాల్లోనూ జాతీయ విధానానికి వ్యాయమైం విధానానికి దాదాపు సరిపోయ్యే ఏ చర్యనూ సైతం కాంగ్రెస్ అవలంబించకుండా బుద్ధిపూర్వకంగా పూర్తిగా తిరస్కరించుకుతూ వచ్చింది ఇది చాలా ముఖ్యమైన అంశం. తన ఆహార విధానానికి పి. యల్. 480 ని ప్రధానంచేసుకొని ప్రభుత్వం గందరగోళపడింది.

ఈనాడుకూడా అదేవిధానం కొనసాగుతూ వుంది. సభలో ప్రధాన ప్రసంగంకాని, ఆహారమంత్రి ఉపన్యాసంగాని అక్కడ చదివిన పత్రాలలోగాని కొత్త విషయం ఏమీ లేదు.

ఆహారసమస్యను "పరిష్కరించడానికి" కేంద్ర ఆహారమంత్రిత్వశాఖ నిరంకుశ ఉన్నతోద్యోగులు ఆ సమస్యా పరిష్కారానికి బాధ్యతను కేంద్రం తీసుకోవాదని చెబుతున్నారు. అది వారి ధోరణిలో ఒకభాగం. ప్రభుత్వ ధాన్యసేకరణను వదులుకోవాలి; మండలాలను రద్దుచేయాలి లేదా విస్తృతం చేయాలి; వర్తకం ప్రధానపాత్ర వహించాలి; ఆహార సప్లయిల విషయంలో కేంద్రం తన వాగ్దానాలను క్రమంగా అగ్గించుకోవాలి.

ఇది చాలా ప్రమాదకరమైన జాతీయ వ్యతిరేక ధోరణి. భారత వాణిజ్య మండలి, పారిశ్రామిక మండలి చెబుతున్నట్టే, అవి తీర్మానించినట్టు ధోరణులకు ఇది పూర్తిగా అనుగుణంగా వుంది. మితవాదం పెచ్చు మొగ్గే కాంగ్రెసు విధానాల కంటకిటీ ఇది అను గుణంగా వుంది.

### నిధుల తరలింపు

భారతదేశంలో కోటిటన్నుల ఆహార పదార్థాలను అమెరికా నుండి, ఇతర సామ్రాజ్యవాద దేశాలనుండి కొనడానికి భారత సహాయ సంస్థ (ఎయిడ్ ఇండియా కన్సార్టియం అనుమతించినందుకు మన ప్రధాని) సంతృప్తిని వెలిబుచ్చడం యాదృచ్ఛికంగాదు. మన ప్రణాళికాబద్ధ అభివృద్ధికి అవసరమైన విదేశీ మారకద్రవ్యం, ఆహార పదార్థాల దిగుమతికి ఖర్చయిపోయి దెబ్బతీస్తుంది. ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేయరాదు.

కాంగ్రెస్ నాయకుల హృదయాలుప్పొంగేటట్లు ఈ "ఉదార" సహాయం చేసిన భారత సహాయ సంస్థదే, పత్రికాలకు సహాయాన్ని నిరాకరించింది. విదేశీ ఋణాలను తిరిగి చెల్లించవలసిన కాలాన్ని మార్చవలసిందిగా భారతదేశం చేసిన అభ్యర్థనను అది తోసిపుచ్చింది.

భారతదేశ పారిశ్రామిక అభివృద్ధిని, తన కాళ్ళపై తాను నిలబడే దిశలో అది పెంపొందడాన్ని అణచివేసే ఆటంకం కల్గించడమే దాని ప్రధాన వ్యూహం. ఆహార విషయంలోను ఇతరమైన కీలకసప్లయిల విషయంలోనూ భారతదేశం స్వాతంత్రం బిచ్చమెత్తేదిగా ఉండాలని దాని ఉద్దేశ్యం.

కోటిటన్నుల ఆహారధాన్యాలకు బదులుగా భారతదేశ ప్రభుత్వ ప్రతినిధులు మన ప్రధాన రంగాలలో విదేశ ప్రయోజనాలు పెట్టబడిని దిగుమతిచేయడానికి సౌకర్యాలను కల్గించడానికి అంగీకరించారు. ఈ గ్యారంటీల స్వభావం ఏమిటి? అవకాశం ఏమిటి? అని పార మెంటులో కమ్యూనిస్టు సభ్యులు ప్రశ్నించితే ఆర్థికమంత్రి ఉగ్రస్వరూపం ధరిస్తూ బుకాయిస్తారు.

ముఖ్యమంత్రుల సభ ఇలా ప్రతిష్టంభన నాత్మక నిర్ణయాలను తీసుకోడానికి కారణం. వామపక్ష ప్రజాతంత్ర కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఇస్తుంటే అధికారంలోకి రావడమూ, ఎరిగాలా నిర్వహణను ఇస్తుడిప్పుడే హస్తగతం చేసుకోవడమూ.

నమ్రత్రమైన ప్రత్యామ్నాయ ఆహార విధానాన్ని రూపొందించడానికి ప్రాథమిక పర్యాలను గుర్తించి ప్రకటించడం మనలో వాటు ఇంకేమీ చేయలేకపోయాయి.

పూర్వపు లంచగొండి అసమర్థ కాంగ్రెసు ప్రభుత్వం పరిస్థితిరీతిలా గందరగోళంచేసి వదలి వెళ్ళింది. అందు చేత అలాంటి ప్రత్యామ్నాయ విధానాన్ని రూపొందించి, దాని ని అంగీకరించేందుకు దేశంముందు పెట్టడానికి ఇంకా కొంత వ్యవధి అవసరమౌతుంది.

### పి. యల్. 480 కి వ్యతిరేకత

పి. యల్. 480 దిగుమతులకు వ్యతిరేకంగా మాట్లాడిన ఘటన ఈ సభలో వినడం హర్షించదగిన విషయమే. అనేక మంది కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు స్వయంశక్తిపై ఆధార పడవలసిన అవశ్యకతను గురించి నొక్కి చెప్పారు.

తమిళ కొరత రాష్ట్రమైన అక్కడ ధాన్యసేకరణను రైతుస్నేహపూర్వకంగా మారుస్తుంటుంటుబట్టి కమూను గత పద్ధతిని సాగించాలని కేరళ తన అభిప్రాయాన్ని స్పష్టం చేసింది.

ప్రజా కమిటీలు, మంత్రులూ ధాన్యసేకరణ ఉద్యమంలో పాల్గొని నాయకత్వం వహించాలని పశ్చిమబెంగాల్ కొత్త పద్ధతిని ఉత్సాహకరమైన మార్గాన్ని సూచించింది.

### దొంగ నిలువలను బయల్ పరచడంలో సుద్రాసు కృషి

ధాన్యం దొంగనిల్వలను బయటకు లాగడంలో తాము సాధించిన విజయాలను మద్రాసు తెలియచేసింది. ప్రధానంగా కేరళ లాంటి ధాన్యసేకరణపథకాన్ని అవలంబించు తామని చెప్పింది.

వామపక్ష, ప్రజాతంత్ర మంత్రులు సూచించినట్టు ధాన్యసేకరణకు ప్రాధాన్యం ఇవ్వడం సరియైనదే. ప్రస్తుత సంక్షోభ స్థితిలో ధాన్యసేకరణ అత్యవసరమనే విషయంలో ఎలాంటి సందేహంలేదు. ధాన్యసేకరణ న్యాయంగాను ప్రజాతంత్ర పద్ధతిలోనూ జరగాలని నొక్కిచెప్పడంకూడా చాలా సమంజసమైన విషయం.

సాధ్యమైనంత ఎక్కువ ధాన్యసేకరణ చేసే సమస్యను పరిష్కరించేందుకు అవలంబించే మార్గాన్ని బట్టి అవి పొందే విజయాలనుబట్టి, ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న ప్రజలు అ యా ప్రభుత్వాలను అందనా కడతారు. ఇదే వాటి జయాపజయాలకు దారితీస్తుంది.

బతే ఈ క్రింది అంశాలను నొక్కి చెప్పవలసి యుంటుంది.

1. కోటి టన్నుల ఆహారపదార్థాలను కొనడానికి భారత సహాయక సంస్థ అనుమతించిందన్న భావంతో ప్రమత్తత వహించరాదు.

ఈ జిత్తులమారి "ఔదార్యం" ఆహార సమస్యను పరిష్కరించలేదు. ప్రస్తుతం కేటాయించే పద్ధతిని కేంద్రపద్ధ జూన్ నెలాఖరు వరకు సరిపడే ఆహార పదార్థాలు మాత్రమే వున్నవని తెలుస్తూంది.

2. ఆహార సమస్య నిస్సందేహంగా జాతీయ సమస్య, బతే ఈ మితవాద కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించడానికి వీల్లేదు.

ఆహార సమస్యా పరిష్కారానికి ప్రధాన బాధ్యత వహించవలసింది కేంద్ర ప్రభుత్వమే దాని ధోరణి నిర్ణయాత్మకమైనదే. దీనివికి ప్రమాదం ఇక్కడే వుంది. ప్రస్తుత పాలక వర్గ సభ్యులు, జాతీయ ఆహార విధానం లాంటిది దేనినీ రూపొందించడానికి అనక్తి చూపించ లేదు.

వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలు, ఆ ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ ఆహార విధానాన్ని రూపొందించాలి.

ప్రస్తుత ఆహార సంక్షోభం ఏదో యాదృచ్ఛికంగా వచ్చిందికాదు. ఈ సంవత్సరం వచ్చే సంవత్సరం వర్షాలు సజావుగా పడినప్పటికీ ఈ ఆహార సంక్షోభంఇలాగే కొనసాగవచ్చు. దీర్ఘకాలిక పరిష్కారానికి భూ సంస్కరణలు కీలకం.

దీనికి తోడుగా ఇందుకు అనుబంధించిన సమస్యలను, అదనపు ధాన్యం మార్కెట్లోకి వచ్చేటట్లుచేయటం, సరియైన ధరల విధానమూగురించికూడా శ్రద్ధవహించాలి.

### విభిన్న దృక్పథాలు

ఈ రెండు సమస్యలపైన అభ్యుదయ ఆర్థిక వేత్తలు విభిన్న దృక్పథాలను తల్లియున్నారు. ఉదాహరణకు శ్రీ కె.యన్.రాజ్, శ్రీ వి. యం. పండేకర్‌లనూ తీసుకుందాం. వారిద్దరూ ఒకే రకం అభిప్రాయాలను వెలిబుచ్చలేదు.

ప్రభుత్వ గుత్తవ్యాపారం, ధాన్యసేకరణ కొనుగోలుల స్వభావం, తద్దుబట్టి మైన ధరలను వ్యతిరేకంగా హర్షించటం, ఉత్పత్తిదారునిపై లేదా మిల్లు యజమానిపై లెవీ - ఈ సమస్య లన్నిటినీ సత్వరం పరిష్కరించాలి.

సాధ్యమైనంత విస్తృతంగా అభ్యుదయకర ప్రజాభిప్రాయాన్ని నెలకొల్పాలి, దానిని దేశంముందుంచాలి.

## అంతర్వేది కమ్యూనిస్టు సమావేశం

రాజోలు, ఏప్రిల్ 21

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా అంతర్వేది (గొంది) పార్టీ సభ్యులు, సానుభూతిపరుల సమావేశం శ్రీ సుబ్బి వెంకటరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. 100 మంది హాజరైనారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ ఇ. దేవదానం, ఎన్నికల తమవారి రాజకీయ పరిస్థితులపై రిపోర్టునిచ్చారు.

తమవాత తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ భూపతి వెంకటనర్సయ్యగారు, ప్రదేశ్ సమితి సమావేశం నిర్ణయాలను వివరించారు. ఎన్నికలలో జిల్లాలో మార్క్సిస్టు పార్టీవారు అవలంబించిన విధానాలు కాంగ్రెసు గెలుపుకు దోహదం చేశాయని ఉదాహరణ పూర్వకంగా వీరోక్కొన్నారు. కమ్యూనిస్టుపార్టీ - మార్క్సిస్టు పార్టీల మధ్య ఎన్నికల పొత్తుకై జరిగిన సంభాషణలను వివరంగా తెలిపారు

ప్రదేశ్ సమితి సమావేశం. వ్యవసాయ కార్మిక రంగాన్ని బలపర్తరం చేయాలని, కూలి రేట్లు పెంచవలె. పాలేళ్ళ జీతాలు పెంపుదలను పార్టీ కేంద్రీకరించి పనిచేయాలని నిర్ణయించిందనీ, పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవాలని నిర్ణయించారనీ. ఈ రెండు సమస్యలపై తాలూకాలో మన పార్టీ కేంద్రీకరించి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ మహాసభలను జయప్రదం చేయుటకు పార్టీ సభ్యులు తోడ్పాటు నివ్వవలసిందిగా శ్రీ ఇ. దేవదానం కోరారు.

రాజోలు తాలూకా కేసనదాసుపాలెం గ్రామ పార్టీ సమావేశం యిటీవల జరిగింది. శ్రీ భూపతి వెంకటనర్సయ్యగారు సమావేశానికి హాజరై నివేదిక నిచ్చారు.

రాజోలు తాలూకా వి. దొడ్డవరంగ్రామ పార్టీశాఖ సమావేశానికి శ్రీయుతులు పిల్లి గంగయ్యశెట్టి, భూపతి వెంకటనర్సయ్య హాజరై ఎన్నికల అనంతర పరిస్థితిని వివరించి పార్టీ బలోపేతాన్ని బలపర్చుకోవాల్సిన అవసరం గూర్చి మాట్లాడారు.

### వ్యవసాయ కార్మిక సభలు

మానేపల్లిగ్రామంలో శ్రీరత్నంఅధ్యక్షతను వ్యవసాయ కార్మిక సమావేశంజరుపబడింది

తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీదేవ మురళయ్య సమావేశంలో పాల్గొని పెద్ద పెద్దగుచున్న ధరల మూలకంగా వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితులు దుర్భరంగా తయారయినవనీ ధరలు పెరుగుదలకనుగుణంగా వేతనాల పెంపుదల కొరకు, జీవన పరిస్థితులు బాగుచేసుకొనుటకు కృషి చేయాలని చెప్పారు.

నెల్లూరు గ్రామంలో జరిగిన మరో వ్యవసాయ కార్మికుల సభలో, నగరం గ్రామ పంచాయితీ అధ్యక్షులు శ్రీ నీతిపూడి గణపతిరావు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ దేవ మురళయ్య హాజరయి వ్యవసాయ కార్మికుల సమస్యలపై ప్రసంగించారు. అనంతరం 7 గురితో కూడిన గ్రామ వ్యవసాయ కార్మిక సంఘ కమిటీని ఎన్నుకొన్నారు.

పై రెండు గ్రామాలలోనూ సంఘ సభ్యత్వం చేర్పించుటకు, జిల్లా రాష్ట్ర కార్మిక సంఘ మహా సభలను జయప్రదం చేయుటకు కార్యక్రమం చేపుకొన్నారు. (వి. ..)

## హోల్‌సేల్ వ్యాపారికి, ఇండ్ల స్థలంగాఉపయోగపడే బంజరు మంజూరుచేసిన అధికారులు

### పై అధికారులు చర్యగైకొనాలని నడికూడి సర్పంచ్ శ్రీ నాగిరెడ్డి డిమాండ్

నడికూడి, ఏప్రిల్, 20

గుంటూరు జిల్లా నడికూడి పంచాయతీ ఏరియాలో "గ్రామీణ గృహ నిర్మాణ" పథకం క్రింద చేర్చిన బంజరు భూమిని చేపలకు మంజూరు చేయకుండా శ్రీ చిట్టి ప్రోలు వెంకట సుబ్బయ్య లాంటి హోల్ సేల్ వ్యాపారులకు మంజూరు చేయుటను అరికడుతూ ప్రభుత్వం వెంటనే దరఖాస్తులు తీసికోవాలని అందుకు భాధ్యులైన లంచగొండి ఉద్యోగులు తహశీలుదారు శ్రీ శేషగిరి రావు, దాచేపల్లి రెవిన్యూ యినస్పెక్టరు శ్రీ ఎ. సూర్యనారాయణమూర్తి గార్లపై శిక్షణా చర్యలు తీసికోవాలని డిమాండ్ చేస్తూ నడికూడి గ్రామపంచాయితీ సర్పంచ్, జిల్లా కమ్యూనిస్టు నాయకులు అయిన శ్రీ మందపాటి నాగిరెడ్డి ఒక ప్రకటన చేశారు.

అందులో యిలావుంది:

"ఎల్లాడు తాలూకా నడికూడి గ్రామ పంచాయితీలోని 750. 67/2 వగైరా సర్వే నెంబర్ల తాలూకు పురాను నూరు యకరముల శిస్తు కట్టిన శిస్తు కట్టని జంజరు ప్రదేశమును పంచాయితీ సమితి, గ్రామ పంచాయితీ కోరికపై ప్రభుత్వమువారు "గ్రామీణ గృహ నిర్మాణ పథకం" క్రింద చేర్చియున్నారు. ఆంధ్రప్రదేశ్ టౌన్‌ప్లానింగు డైరెక్టరుచే నెం 350/63-64 ఆర్. హెచ్. ఏ. తేది 6-1 64 లో మాస్టరుప్లాను తయారు చేయబడి డి. డిస్. నెం 727/63-ఇ 1 తేది 18-1.64 లో ప్రభుత్వం ఆమోదంపొంది స్కీము అమలుకు పిలుగురూళ్ళ సమితివారికిన్ని గ్రామపంచాయితీ వారికిన్ని ఉత్తర్వులు జారీచేయబడినవి ఇంట్లులేని పేదలకు మంజూరు చేయుటకున్నూ ప్లాను ప్రకారము నివేశపద్ధతులలో నూతనకాలనీ నిర్మించుటకున్నూ యీ పథకం ఉద్దేశింపబడినది.

1964 లో పల్నాడుతాలూకాలో వచ్చిన వినాశకర వరదల మూలంగా దాచేపల్లి, మహర్షాపేట తదితర ఎరినర గ్రామాల పేదలు, ఆంధ్రసిమెంటు కంపెని నడికూడి మైన్సువసివారలు, అటవిక జాతులకు చెందిన సుగాలీ చెంచుకులాల వారలు కొంత ప్రదేశంలో సుమారు 200 యింట్లు నిర్మించుకొని కొన్ని సంవత్సరాలుగా కాపురముంటున్నారు కూడా. పేదలు కాపురముంటున్న ఆ ప్రదేశంలో ప్రభుత్వం, సాంఘిక సంక్షేమశాఖ, సమితి గ్రాంట్లతోనూ పంచాయితీ నిధులతోనూ ప్రజల సౌకర్యార్థం యిప్పటికే ఇహమారు 50 వేల రూపాయలతో 5 మంచినీటి బావులు, రోడ్లు నిర్మాణంచేసియున్నారు. ఇంట్లస్థలాల ప్లాట్లకు దిమార్కేషను రాళ్ళు నాటించుటకు ప్రభుత్వంవారు 2 వేల రూపాయలు యిచ్చియున్నారుకూడా. ఈ ఎరిస్థితులు దృష్ట్యా యిప్పటికే యిండు నిర్మించుకున్న పేదలకు వారిపేర ఆయా స్థలాలను పట్టాలు యిచ్చి మిగతా ప్రదేశమంతయు గ్రామకంఠంగా మార్చి పంచాయితీకి వ్రాదీన పరచవలసినదిగాను, "గ్రామీణ గృహ నిర్మాణ పథకం" అమలుకు తోడ్పడవలసినదిగాను పంచాయితీ తరపునూ, ప్రజల తరపునూ గత కొన్ని సంవత్సరాలుగా రెవిన్యూ అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడుచున్నవి. అందుపై కడపు తాలూకా తహశీలుదారు నడకు ప్రదేశ పంచాయి ఇండ్ల స్థలాల క్రింద మార్పుచేసి పంచాయితీకి న్యాదీనం చేయుటకు 13.6.66 తేదీతో ఏ-1నోటీసుకూడా జారీచేసియున్నారు.

కాని నడికూడి పంచాయితీ ఏరియాలో నూతనంగా ఆంధ్ర సిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణం జరగనున్నదనే వార్త వల్లనూ, మా ప్రదేశ మంతయు తదితర గ్రామంలన్నిటికి కూడాలి ప్రదేశ మగుటవల్లనూ, ఈ స్థలాలపై భవిష్యత్తులో మంచి గిరాకి పుంటుందనే ఉద్దేశంతో పరిసర గ్రామాలకు చెందిన అనేక మంది, తమ కేంద్రం యిండ్ల స్థలాల అవసరము లేకున్నా, తమ తమ యిష్టానుసారంగా ఆక్రమించుకొని చుట్టు చిన్న చిన్న గోడలు పెట్టించియున్నారు. కడకు పాఠశాల, ఆసుపత్రి ప్రముఖ కేంద్రము, పశువుల ఆసుపత్రి, గ్రంథాలయం, పంచాయితీ ఆఫీసు, జరిగంగ నాటక పరిషత్ నాటకపార్కు, రేడియో, మార్కెటు, పోలీసు స్టేషను, పోస్టాఫీసు, రోడ్లు మొదలగు ప్రజా ఉపయోగి అవసరాల నిమిత్తం మాస్టరు ప్లానులో కేటాయింపబడిన స్థలములనుకూడా కొందరు ఆక్రమించుకున్నారు.

వారిలో ప్రముఖులయిన శ్రీ చిట్టిప్రోలు వెంకటసుబ్బయ్య అను హోల్‌సేల్ వ్యాపారి పునూరు ఎరిమిది ఎకరముల భూమిని వివిధ ప్రదేశములలో ఆక్రమించుకొని యున్నారు ఆయన ఆక్రమించుకొన్న స్థలాలలో కొన్నింటిని యిప్పటికే వేల రూపాయిలకు అమ్ముకొనియున్నారు. మరికొన్నిచోట్ల బేస్ మెంటువరకు గోడలుకట్టి అమ్ముచూపుతున్నారు. తన కాపురముంటున్న యిండ్లుగాక మున్నపుబట్టి వగైరాలు నిర్మించి వ్యాపారాలు చేస్తున్నారు. యిండ్లు లేని పేదలు యిండ్లు నిర్మించుకొనకుండా తనపేర "బి" ఫారం ఉందని అడ్డగించుచున్నారు. ఈయనకు పెద్ద వ్యాపారం, అనేక గ్రామాలలో యిండ్లు స్వంత భూములు లక్ష రూపాయలకు అన్తిపాస్తులున్నప్పటికి దాచేపల్లి పిర్కా రెవిన్యూ యినస్పెక్టరు శ్రీ సూర్య నారాయణమూర్తి తాలూకాలో ఈ మధ్య వరకుతహశీల్‌దారుగా వుండిన శ్రీ శేషగిరిరావుని కూడ గట్టుకొని 67/2 నెంబరులో యి 2.29 ఎకరాల భూమికిపట్టా కొరకుదరఖాస్తుపెట్టుకొనియున్నారు. అందుపై పంచాయితీకి ఆక్షేపణలు తెలుపవలసినదిగా ఎ. బి. నోటీసు రాగా వెంటనే పంచాయితీ తరపునూనూ, ప్రజల తరపునూ జిల్లాకలెక్టరు మొదలు అందరు రెవిన్యూ అధికారులకు ఆక్షేపణ నివేదికలు పంపుకొని యున్నాము. గ్రామోద్యోగులు మరి ఎ. బి నోటీసుపై ఆక్షేపణ తెలియచున్నారు. కాని ఆ నోటీసు అస్పష్టంగా వచ్చే లాభంలో బాగా ఆలస్యమైన రెవిన్యూ యినస్పెక్టరుగారున్నూ, లంచాలకు చేపుమోసిన పల్నాడు తాలూకాలో ఉద్యోగం చేస్తూ ఒక సంవత్సర కాలంలోనే, పునూరు లక్షరూపాయల అక్రమ సంపాదన చేసి వేపకంపల్లి గ్రామంలో భూములు సంపాదించిన తహశీల్‌దారు శ్రీ శేషగిరిరావు గారున్నూ దరఖాస్తుదారైన శ్రీ చిట్టిప్రోలు వెంకట సుబ్బయ్యపట్ల ఏమీ పట్టనట్లుగా వ్యవహరించి పట్టా మంజూరుచేయుటకు సిఫార్సు చేసినట్లు తెలియుచున్నది. ఒక పైపున ఎన్నో సంవత్సరాలుగా యిండ్లు కట్టుకొని కాపురముంటున్న పేదలకు పట్టాలు మంజూరు చేయుటకుగాని మార్కెటు ప్లాను ప్రకారం యిండ్ల స్థలాల క్రింద మార్పుచేసుటకు పెండింగులోవున్న ప్రపోజల్సు పూర్తి అగుటకు ఏమాత్రం చర్యలు తీసికొని ఈ రెవిన్యూ అధికారులు లోగడ పంచాయితీ పేర పంపిన ప్రపోజల్సులో ఒక భాగమైన 67/2 సర్వే నెంబరు మరల శ్రీ చిట్టిప్రోలు వెంకట సుబ్బయ్యపేర పట్టా యిచ్చుటకు పూనుకొనుట ఎంత అక్రమమో చేరే చెప్పనవసరంలేదు. ఈ అధికారుల వర్తనను ఖండించుతూ వివరాలతో కూడిన మహజరు పిటిషను తి 13.4.67 తోగౌ॥ 11 రెవెన్యూ శాఖా మంత్రి గౌ॥పంచాయితీ రాజ్ మంత్రి, రెవిన్యూ బోర్డు జిల్లా కలెక్టరు, తదితర రెవిన్యూ అధికారులకు పంపుకొనియున్నాము.

కాబట్టి యిప్పటికైనా వెంటనే ప్రభుత్వం జోక్యం కల్గించుకొని దిగువతర్యలు తీసుకోవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాను.

1. సర్వేనెంబరు 67/2 లో యి. 2.29 సెంట్లు శ్రీ చిట్టిప్రోలు వెంకటసుబ్బయ్య పెట్టిన పట్టా దరఖాస్తుపై పూర్తి విచారణ జరిగేంతవరకు ఎలాంటి పత్రత్యులు జారీ చేయరాదు.

2. గ్రామీణ గృహ నిర్మాణపథకం క్రింద మాస్టరు ప్లానులో నమోదు కాబడిన స్థలముతప్ప ఇతర స్థలాలక్రింద మార్పుచేసి యిప్పటికే ఇండ్లు నిర్మాణంచేసుకున్నవారికి వారిపేరనుమీగతా ప్రదేశమంతకూడా పంచాయితీకి స్వాధీనపర్చి మాస్టర్ ప్లానునుఅనుసరించుటకు ఉత్తర్వులు జారీచేయాలి.

3. ఈ స్థలాల పంజారు విషయం అక్రమ లాభార్జనకు పాల్పడుచున్న శ్రీ చిట్టిప్రోలు వెంకట సుబ్బయ్య లాంటివారి నందరిని ఆస్థలాలనుండి తొలగించాలి

4. ఈ అక్రమ పద్ధతులకు పూనుకున్న దాచేపల్లి రెవిన్యూ ఇనస్పెక్టరు శ్రీ సూర్యనారాయణమూర్తిని వెంటనే బదిలీ చేయుట నుండి త్రాగివేయ చేయాలి. వారిపైనూ యీ దుర్మార్గపరుల తహశీల్‌దారుగా యిచ్చిన పనిచేసిన శ్రీ శేషగిరిరావుగారిపై నేరా విచారణ జరిపి తగిన శిక్షణా చర్యలు తీసికోవాలి.

##

# గ్రీస్‌లో మూకుమ్మడిగా కమ్యూనిస్టుల అరెస్టు

ఏథెన్స్, ఏప్రిల్ 23

గ్రీస్‌లో అధికారం హస్తగతం చేసుకొన్న అభివృద్ధినిరోధక సైనికాధికారులు దేశంలోని కమ్యూనిస్టులను మూకుమ్మడిగా అరెస్టు చేస్తున్నారు.

పీరందరూ ప్రోస్ అనే దీవిపై నిర్బంధంలో ఉంచడానికి తరలించబడ్డారు.

ఇప్పటివరకు ఎంతమందిని అరెస్టు చేశారో తెలియజేయడానికి అధికార వర్గాలు నిరాకరించాయి. కాని అరెస్టు చేయవలసిన వారి జాబితాలో వేల వరకు పేర్లున్నాయని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తుంది.

అరెస్టులు పూర్తియ్యేవరకు గ్రీసు నుండి ఎవరినీ బయటికి పోనీకుండా ఆంక్షలు విధించారు.

## తిరుగుబాటుకు కారణాలు

వచ్చే నెల 28 వ తేదీ గ్రీస్‌లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో వామపక్ష ప్రజాతంత్రశక్తులు విజయం పొందడం కాయమనీ, అటువంటిది జరుగకుండా అపు చెయ్యడానికై గ్రీకు రాజు, సైనికాధికారులు పథకాలు తీసుకుంటూ నాటకం నడిపించి, ప్రధాని జార్జిపపాండ్రియోతోసహా అభ్యుదయ వాదుల నందరినీ అరెస్టుచేయడం జరిగిందని అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

## ఏడు రుసేనాముల తొలగింపు

తిరుగుబాటు సైనికాధికారుల పద్దతుల కొత్త ప్రభుత్వం ఉన్నత సైనికాధికారులలోని 5 గురు జనరల్స్‌ను తొలగించివేశారు.

వీరంతా అత్యున్నత సైనిక సమితి సభ్యులు ; వీరిస్థానే కొత్తసైనికాధికారులలో నియమించ బడ్డారు.

తిరుగుబాటు జరవడానికి రెండేళ్ళనుండి ఆలోచిస్తున్నామనీ, ఇప్పుడు తగుసమయం వచ్చినందువల్ల తమ పథకాన్ని అమలు జరపామనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియచేశారు.

## దేశప్రజలకు అజ్ఞాత రేడియో పిలుపు

జాతీయ స్వాతంత్ర్య రక్షణకు పార్లమెంటరీయంత్రాంగానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయమని అజ్ఞాత రేడియో ఈరోజు గ్రీస్ యువకులకు పిలుపు యిచ్చింది

ప్రస్తుత పరిస్థితిలో గ్రీస్ యువకుల ప్రథమ కర్తవ్యం యిదని ఆ రేడియో వ్యాఖ్యాత అన్నారు.

# 46 మంది అమెరికన్ల హతం

## దక్షిణ వియత్నాం విముక్తిసేనల చేతిలో

సైగాన్, ఏప్రిల్ 2

ఉత్తర, దక్షిణ వియత్నాంలను వేరుపరచే నిస్సైనిక మండలానికి దక్షిణంగా 80 మైళ్ళ దూరంలో వియత్నాం విముక్తిసేనలు, అమెరికా మెరైన్ సైనికులు 46 మందిని చంపివేసినట్లు, 105 మందిని గాయపరచినట్లు సేడిక్కడ ప్రకటించబడింది.

సైగాన్‌కి యీశాన్యంగా క్యాంగ్‌టిన్ రాష్ట్రంలోని ఉత్తర పర్వత సానువుల్లో అమెరికామెరైన్ సైనికులకు,దక్షిణవియత్నాం విముక్తి సేనలకు శుక్రవారం ఉదయంనుండి నిన్నటి వరకు పోరాటం జరుగుతూనేవున్నట్లు అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

అక్కడక్కడ యింకా పోరాటం జరుగుతూనే వుందని తెలియజేశాడు.

అమెరికా మెరైన్ సైనికులు 175 యం. యం. ఫిరంగులు వాడినందువల్ల విముక్తి సైనికులు 96గురు చనిపోయారని తెలియజేశారు.

వియత్నాం ఉత్తర రాష్ట్రాలలోని అమెరికా మెరైన్ సైనికులకు వత్తాసుగా మరికొంత మంది మెరైన్ సైనికులను పంపామనీ, నిన్న పోరు జరిగిన ప్రాంతానికి దక్షిణ ప్రాంతంలో 20 మంది గెరిల్లాలు చనిపోయినట్లు అమెరికా సైనిక ప్రతినిధి తెలియజేశారు.

చైనా సరిహద్దుకి 25 మైళ్ళలోపల ఉత్తర వియత్నాంలో వున్న విమాన వ్యతిరేక శతఘ్నులుగల ప్రాంతాలపైన, సమ్మెలు కేంద్రంపైన అమెరికా విమానాలు బాంబులు వేశాయని తెలియజేశారు.

హైఫాంగ్ రేవుకు 25 మైళ్ళదూరంలో వున్న పోకాక్ బారక్స్‌పై అమెరికా విమానాలు బాంబులు వేశాయనీ, నాలుగు చోట్ల కొద్దిసుంబలు సంభవించాయనీ తెలియజేశారు ఉత్తర వియత్నాంపై 110 సార్లు అమెరికా విమానాలు దాడులుజరపగా రెండు సార్లుమాత్రం సోవియట్ మిగ్ విమానాలు కొద్దిసేపు ఎదురు దాడి జరిపాయనీ, కాని పరస్పరం కాల్పులు జరగలేదనీ చెప్పారు.

రోడ్లు, బారేజీలు, బ్రిడ్జీలు, లారీలు, స్టోరేజి ప్రాంతాలపైన అమెరికా విమానాలు బాంబుదాడులు జరిపాయి.

సైగాన్‌కి ఆగ్నేయంగా 16 మైళ్ళ దూరంలో వియత్నాంగ్ సైనికులు బి-57 కాన్‌బెర్రా విమానాన్ని కూల్చివేశారు పైలట్ చచ్చిపోయాడు.

# అంతరిక్షంలో సోవియట్ విజయాలు

మాస్కో, ఏప్రిల్ 23

అంతరిక్ష ప్రయోగాల విషయంలో సోవియట్‌ను అధిగమింపడానికి అమెరికా ఎంత ప్రయత్నిస్తున్నా సోవియట్ యూనియన్‌వే యింకా పరకు పైచేయిగా వుందని రాయిటర్ విలేకరి వ్రాస్తున్నారు

అనేకరకాల ప్రయోగాలలో సోవియట్ ప్రథమ విజయాలు సాధించింది.

1957, అక్టోబరు 4 న సోవియట్ యూనియన్ ప్రథమంగా భూ మి చుట్టూ తిరిగే ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

1957 నవంబరులో 'లైకా' (కుక్క) తో ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

భూమ్యాకర్షణశక్తిని అధిగమించి వెళ్ళిన 'లూనా-1'ని 1959 జనవరిలో ప్రయోగించింది.

చంద్రోపరితలంపై కాలూనిన 'లూనా-2' రోదసీనౌకను 1959 సెప్టెంబరులో పంపింది.

1959 అక్టోబరులో చంద్రగ్రహపు అవలివైపు ఫొటోలను 'లూనా-3' తీసి భూమికి ప్రసారం చేసింది.

'కాస్మోస్-2'లో ప్రపథమంగా రెండు జంతువుల్ని (స్ట్రెల్కా, బెల్కాలను) అంతరిక్షంలోకి పంపి జయప్రదంగా సోవియట్ యూనియన్ 1960 ఆగస్టులో క్రిందికి దించింది.

వోస్టాక్-1 లో సోవియట్ పౌరుడు యూరీ గాగారిన్ 1961, ఏప్రిల్ 12 న అంతరిక్షంలో తిరిగి క్షేమంగా భువికి దిగాడు.

ఒక గ్రహాన్నిదాటివెళ్ళిన మరో ఉపగ్రహాన్ని (వీనస్-1) 1961 ఫిబ్రవరిలో సోవియట్ పంపింది.

వోస్టాక్, 3, వోస్టాక్ 4 రోదసీనౌకలో ప్రపథమంగా ఆండ్రియన్ నికొలయెవ్ పావెల్ పొపోవిచ్‌లు, ఒకరికొకరు 4 మైళ్ళ దూరంలోవుంటూ భూప్రదక్షిణ జరిపారు.

ప్రపథమంగా సోవియట్ మహిళ వాలంటినా టెరిస్కోవా 1963 జూన్‌మాసంలో వోస్టాక్ 6 లో భూప్రదక్షిణ చేసింది.

ముగ్గురు అంతరిక్షయాత్రికులతో కోస్మోస్-1 1964 అక్టోబరులో ప్రయోగించబడింది.

1965 మార్చిలో అలెక్సీ లియొనొవ్ ప్రథమంగా రోదసీ నౌక నుండి బయటికి వచ్చి అంతరిక్షంలో నడిచారు.

1966 మార్చిలో సోవియట్ ప్రయోగించిన న్యుత్నిక్ శుక్రగ్రహాన్ని తాకింది.

'లూనా 10' 1966 ఏప్రిల్‌లో చంద్రుని చుట్టూ ప్రదక్షిణం చేసింది.

చంద్రోపరితలంమీద దిగటానికిగల అవకాశాల పరిశీలనకు లూనా-13 గత ఏడాది డిసెంబరులో ప్రయోగించబడింది.

## పిడుగుపడి ఇద్దరిమృతి

షిమోగా, ఏప్రిల్ 24

షిమోగాకు సమీపంలో పొలంలో పని చేస్తున్న యిద్దరు పిడుగుపడిన ఫలితంగా నిన్న సాయంత్రం మరణించారు.

# మాస్కో రేడియో ద్వారా తెలుగు శ్రోతలకు కొమరోవ్ వాణి

విజయవాడ, ఏప్రిల్ 23

మాస్కో రేడియో తెలుగు వార్తా ప్రసారంలో నేడు శ్రోతలకు అంతరిక్షంనుండి నయూత్-1 రోదసీ నౌక నుండి కొమరోవ్ చెప్పిన మాటలను వినిపింపజేశారు. రాత్రి 8 గంటల నుండి 8-30 వరకు జరిగిన ప్రసారంలో రికార్డు చేయబడిన కొమరోవ్ కంఠధ్వనిని ప్రసారం చేశారు.

మాస్కో రేడియో ఏప్రిల్ 20 వ తేదీ నుండి తెలుగు వార్తలు ప్రసారం చేస్తున్న సంగతి పాఠకులకు విదితమే.

నేటి రాత్రి 8 గంటల ప్రసారంలో నయూత్ ప్రయోగంమందు కొమరోవ్ యిచ్చిన సందేశాన్ని ప్రసారం చేశారు. ప్రతి ఐదు నిమిషాలకు ఒకసారి సోవియట్ జాతీయ గీతాన్ని వినిపింపజేస్తూ కొమరోవ్ జీవిత విశేషాలనుకూడా చెప్పారు.

మాస్కో రేడియో తెలుగు వార్తలు 13, 16, 19 మీటర్లలో వినిపించుతున్నారు.

## వ్యవసాయ కార్మిక మహాసభ సన్నాహం

(1 వ పేజీ తరువాయి)

భారతపరిస్థితులకు, మొత్తంజిల్లాలోకనీసం 200 గ్రామాలలో బలమైన వ్యవసాయకార్మిక వ్యవస్థను నిర్మించాలని. మే 13, 14 తేదీలలో పెదపాడ్‌లో జరిగే ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభకు 300 మంది ప్రతినిధులను పంపాలని తీర్మానించబడింది.

జిల్లా సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు "జనరల్ ఎన్నికల ఫలితాలు-గుణపాఠాలు" రిపోర్టును ప్రవేశపెట్టారు. కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదనలను హర్షించిన పార్టీ ఆమోదించనందున కృష్ణాజిల్లాలో కాంగ్రెసు వ్యతిరేక ఐక్యసంఘటన నిర్మాణం అసాధ్యమైందని, ఉభయ పక్షాలకు నష్టం వాటిల్లిందని, హర్షించుపార్టీ ఐక్యతా వ్యతిరేక వైఖరి కాంగ్రెసుకు వరప్రసాదంగా పరిణమించిందని శ్రీ దాసరి వివరించారు. మైలవరం - గన్నవరం సీట విషయంలో పరస్పర పోటీలు నివారించడానికి జరిగిన పప్పందాన్ని హర్షించుపార్టీ కాలానికివదలి తుగ్నంచేయడం కాంగ్రెసును ఓడించడం కంటే కమ్యూనిస్టుపార్టీ దెబ్బతీయాలనే వారి మౌలిక వ్యూహానికి తార్కాణమని చెప్పారు. జిల్లాలో తుడిచి పెట్టుకుపోవాల్సిన కాంగ్రెసు అత్యధిక సీటులో గెల్వడానికి పుట్టయపార్టీలు లోగడ గెల్చివున్న స్థానాలనుకూడ కోల్పోవడానికి కారణం హర్షించుపార్టీ విచ్ఛిన్నకర వైఖరేనని శ్రీ దాసరి స్పష్టం చేశారు. సమావేశానికి హాజరైన సమితి సభ్యులంతా చర్చలో పాల్గొన్నారు. ఎన్నికలలో జయటపడిన నిర్మాణబలహీనతలను, ఆ బలహీనతలను అధిగమించడానికి తక్షణం అమలు జరపాల్సిన కార్యక్రమాన్ని సమితిసమావేశం చర్చించి రిపోర్టును ఏకగ్రీవంగా ఆమోదించింది.

## రాజోలు తా॥ నుండి 50మంది ప్రతినిధులు

పిఠాపురం, ఏప్రిల్23

తూర్పు గోదావరిజిల్లా, రాజోలుతాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం శ్రీ అబ్బాయి అధ్యక్షతన రాజోలులో పార్టీ కార్యాలయంలో ఈ నెల 13, 14 తేదీలలో జరిగింది.

తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ భూపతి వెంకటసర్వయ్య ప్రదేశ్ సమితి సమావేశం రిపోర్టు నివ్వాడు.

తాలూకాలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ మహాసభను జరుపుటకు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గం జరుపుచున్న ప్రయత్నాలకు పూర్తిమద్దతు నిచ్చి సభను జయప్రదం చేయుటకు పార్టీ సభ్యులు, కార్యకర్తలు దీక్షతో పని చేయాలని విజ్ఞప్తి చేయబడింది. తాలూకాలోని 40 గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం చేర్పించాలని, 100 మంది ప్రతినిధులను, సౌహార్ద ప్రతినిధులను సభకు పంపాలని నిర్ణయించబడింది.

అదే విధంగా పెదపట్నంపాడులో జరుగు ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభకు తాలూకా నుండి 50 మంది ప్రతినిధులు ప్రేక్షకులను పంప నిర్ణయించింది.

వ్యవసాయ కార్మికుల వేతనాలు, పెంపుదలకు ఆహార ధరల పెరుగుదలకు వ్యతిరేకంగానూ, అధనపు శిస్తువల్లుం రద్దుచేస్తూ సుప్రీం కోర్టు తీర్పు చెప్పిన లెక్కచేయక తిరిగి పన్ను విధించడాన్ని ఆంధ్ర కాంగ్రెసు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా పార్టీ పని చేయాలని నిర్ణయించ బడింది, ఈ సమస్యలపై ప్రజలను సమీకరించడానికి కార్యక్రమం పేయబడింది.

అనంతరం పార్టీ నిర్మాణం విషయం చర్చించి 40 గ్రామాలలో 400 మంది పార్టీ సభ్యులను చేర్చించి, పార్టీకాలలను నిర్మాణం చేయాలని తీర్మానించబడింది.

ఈ కార్యక్రమం అమలు జరుపుటకు కమిటీసభ్యులు బాధ్యతలు తీసుకొన్నారు.

(ప. వి)

## రు. 6లక్షల దొంగ కరెన్సీ పట్టివేత

కాన్పూర్, ఏప్రిల్ 23

సెంట్రల్ ఎక్సైజ్, పోలీసు శాఖల సహకారంతో కొంతమంది వ్యాపారుల నివాస గృహాలమీద, కార్యాలయాలమీద బుధవారం పన్నుశాఖ అధికారులు యీరోజు దాడిచేసిన ఫలితంగా రు 6 లక్షల దొంగ కరెన్సీనోట్లు పట్టుబడింది.

దాడులు యింకా సాగుతున్నాయి. జనసమారనంచుల్లో తుడబ్బాసు కట్టలుకట్టబడినవారు.

# నల్లగొండజిల్లాలో వేతనసంఘ పర్యటన

## ఏప్రిల్ 26, 27 తేదీలలో

సూర్యాపేట, ఏప్రిల్ 23

రోడ్లు, బిల్డింగులు, ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలలో పనిచేసే సిబ్బంది పని పరిస్థితులను పరిశీలించడానికి నియమింపబడిన కనీస వేతనాల సంఘం ఏప్రిల్ 26,27 తేదీలలో నల్లగొండజిల్లాలో పర్యటిస్తుంది. ఏప్రిల్ 26, 29, 30 తేదీలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటిస్తుంది.

ప్రభుత్వం వెంటనే పోచంపాడు ప్రాజెక్టును ప్రారంభించి 5 సంవత్సరాల సర్వీసుగల కార్మికులకు అక్కడ ఉద్యోగాలు యివ్వాలనీ, దేశంలో ఆకలిని, దారిద్ర్యాన్ని తరుమును రూపుమాపడానికి ఆ ప్రాజెక్టును ప్రారంభించాలనీ, పదవీ విరమణ చేసిన చీఫ్ ఇంజనీరు శ్రీ కె. రామస్వామి, మాజీ శాసనసభ్యుడు శ్రీ దర్శనభికం, శ్రీ ఎ. సత్యనారాయణ (ఇండి) విజ్ఞప్తి చేశారు. అందుకు అవసరమైన నిధులకోసం పద్యనిషేధాన్ని రద్దుచెయ్యాలనీ, అందువల్ల నాలీన రు. 10 కోట్ల ఆదాయం లభిస్తుందనీ వారు చెప్పారు.

ఉద్యోగాల నుండి తొలగించినవారికి ఉద్యోగాలలో ప్రత్యేక ప్రాధాన్యత యివ్వాలనీ, ఎక్కడెక్కడ బాకీలు వుంటాయో అక్కడి కల్లా వారిని బదిలీ చెయ్యాలనీ, పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలనీ చెప్పారు.

ఇంజనీరింగ్, పర్సంటాజీలు సిబ్బందితో సహా ఐదునంవత్సరాల సర్వీసు ఉన్న సుమారు నాలుగువేలమంది ఉద్యోగులను పనులనుండితొలగిస్తున్నట్లునాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్మికసంఘ అధ్యక్షుడు దర్శనభికం ఒక ప్రకటన చేశారు. ఈ విధంగా ఉద్యోగులను పనులనుండి తొలగించడంవల్ల వారు ఆకలి, నిరుద్యోగం బారినపడతారని కూడా ఆయన చెప్పారు.

# ఆహార కంట్రోళ్లకు జనసంఘ్ వైముఖ్యం

## ఆహారసమస్యపై జనరల్ కౌన్సిల్ తీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ఆహార ధాన్యాలలో ప్రభుత్వ గుత్తవ్యాపారానికి, లేవీద్వారా ధాన్యసేకరణకు వ్యతిరేకత తెలుపుతూ భారతీయజనసంఘ్ తీర్మానించింది. లెవీలు అవసరమే, అయితే ధాన్యం వ్యాపారుల నుండి సేకరించాలేకాని, రైతులనుండి నేరుగా సేకరించవలదని జనసంఘ్ తీర్మానంలో చెప్పారు.

దేశంలో బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీలాంటి ముఖ్యమైన నగరాలను, జనసమీప ప్రాంతాలను వేరుచేసి, మిగతా దేశమంతటినీ ఒకే ఆహారమండలంగా చేయాలని జనసంఘ్ కోరింది. వేరు జేయబడిన ప్రాంతాలలో ధాన్యం, పంచదారకి ప్రత్యేకమైనఏర్పాటు చేయాలనీ సూచించింది.

ప్రభుత్వోద్యోగులను ప్రయివేటు కంపెనీలలో పనిచేసే ఉద్యోగులను ప్రభుత్వమే, ఆ కంపెనీల యజమానులు సరసమైన ధరకు ధాన్యం సరఫరా చేయాలనీ, హార్డ్‌టోర్ ధరలకు తక్కువ ధరలకంగల తేడాను ప్రభుత్వం, తక్కువజీతాలు పొందుతున్న యజమానులు భరించాలని తీర్మానం సూచించింది. అందులో ఇంకా ఇలా వుంది: ఏదేశాలనుండి దిగుమతి చేసుకొనే ధాన్యాలను, ఆహార కార్పొరేషన్ సేకరించే ధాన్యాలను చౌకధాన్యం డిపోలద్వారా పేదలకు పంపిణీ చేయాలి. దిగుమతి చేయబడ్డ ధాన్యాన్ని ఏ పరిస్థితిలోను అనధికార సంస్థలద్వారా పంపిణీ చేయించరాదు. ఎందుకంటే దీన్ని వుత్పాదనకు కొన్ని సంస్థలు వినియోగిస్తున్నాయి.

ఆహారసమస్య జాతీయసమస్య కాబట్టి ఉత్పత్తి బాధ్యతలను రాష్ట్రాలు స్వీకరించాలి. పంపిణీ బాధ్యతను కేంద్రానికి ఇవ్వాలి.

## మద్య నిషేధం రద్దు విషయమై జనవాక్య సేకరణ

### కేరళ కాంగ్రెసునాయకుని సూచన

కాలికట్, ఏప్రిల్ 23

మద్యనిషేధ రద్దు ప్రతిపాదన విషయమై జనవాక్య సేకరణ జరిపి, రాష్ట్రప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలనీ ఇటీవల కాంగ్రెసులో చేరిన మాజీ సోషలిస్టు శ్రీ కె. టి. ఎనన్ అన్నారు.

ఇటువంటి ముఖ్యనిర్ణయం విషయంలో ప్రజల అభిప్రాయాన్ని సూటిగా తెలుసుకోవడం అవసరమని అన్నారు.

గోవా సమస్యలాగానే ఈ సమస్యపై కూడా ప్రజలముందుకు వెళ్ళటానికి కాంగ్రెసు సిద్ధమేనని అన్నారు

ప్రజల్ని తాగుబోతు జరిచేసి, ప్రభుత్వం ధారాళనకు పూనుకోవటం ఘోరమని చెప్పారు.

## శ్రీ కోకాకు జనసంఘ్ మద్దతు

(1 వ పేజీ తరువాయి)

శ్రీ తెన్నేటి ప్రకటించారు. ప్రతి పక్షాల అభ్యర్థి నెగ్గితే శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం రాజీనామా యివ్వవలసిన నైతిక బాధ్యత వుందని ఆయన అన్నారు.

## జనసంఘ్ మద్దతు

న్యూఢిల్లి, ఏప్రిల్ 23

మూడురోజులుగా యిక్కడ జరుగుతున్న భారతీయ జనసంఘ జనరల్ కౌన్సిల్ సమావేశం నేడు నూతన్ప్రమైంది. కాశ్మీరు సమస్యను పార్టీ సమస్యగా భావించరాదని అధ్యక్షుడు మహాక్ ఒక విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి పదవికి పోటీచేస్తున్న ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ కోకా సుబ్బారావు ఏపార్టీకీ చెందనని యిచ్చిన ప్రకటనకు శ్రీ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అమోదం తెలియచేశారు

దేశ ప్రయోజనాల దృష్ట్యా జనసంఘ్ విపక్ష రాష్ట్రాల కాంగ్రెసేతర మంత్రి వర్గాలో చేరుతోందని ఆయన అన్నారు.

దేశ ప్రయోజనాలు, సమగ్రతదృష్ట్యా కాశ్మీరుపట్ల ఒక జాతీయ విధానాన్ని రూపొందించుకోవాలని జనరల్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తూ మహాక్ చెప్పారు.

కాశ్మీరులోకి పాకిస్తానీయులు తిరిగి చొరబడుతున్నారనీ, ప్రభుత్వం ఆ విషయంపట్ల శ్రద్ధవహించాలని అన్నారు.

షేక్ అబ్దుల్లా విడుదల విషయంలో నిర్ణయం తీసుకునేటప్పుడు దేశ ప్రయోజనాలను దృష్టిలో పుంచుకోవాలని చెప్పారు.

# తూర్పుగోదావరి, శ్రీకాకుళం విశాఖజిల్లాలతో విడిగా ఆహారమండలం:

## మూడు జిల్లాల కలెక్టర్ల నిర్ణయం

విశాఖపట్నం, ఏప్రిల్ 23

విశాఖపట్నం శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాలను ఆహార ధాన్యాల పంపిణీ, సేకరణ సందర్భంలో ఒక మండలంగా పరిగణించాలని ఈ మూడు జిల్లాల కలెక్టర్లు నిర్ణయించారు.

నష్టయిలాభ మంత్రి శ్రీ వి. బి. రాజు అధ్యక్షతన నిన్న విశాఖపట్నంలో సమావేశం జరిగింది.

ఇంతకు ముందు తమ తమ జిల్లాలలో కలెక్టరు ధాన్య సేకరణ, పంపిణీ పనిని నిర్వహించేవారు.

విశాఖ జిల్లాకు తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాలనుండి ధాన్యం వెళ్ళేది.

రైతుల వద్దనుంచి సరాసరి ధాన్యాన్ని సేకరించి, మిల్లర్లకు యివ్వాలని, మిల్లర్ల నుండి బియ్యాన్ని తీసుకోవాలని నిర్ణయించారు.

దీనివల్ల మధ్య దళారీల బెడద తుండదు. ఈ నిర్ణయం అమలుజరపటానికి జిల్లా కలెక్టర్లు, మిల్లర్ల ప్రతినిధులతో కమిటీని నియమిస్తారు.

## ప్రభుత్వ రంగంలో సమర్థులైనవారి నియామకం

### ఫక్రుద్దీన్ అలీకి ప్రధాని లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలను నిర్విహించడానికి సమర్థులైన వారిని నియమిస్తామని, అటువంటివారు ఎక్కడలభించినా వారిని పరిశ్రమల నిర్వహణకు వినియోగిస్తామనీ ప్రధాని ఇందిరాగాంధీ చెప్పారు.

సమర్థులైన వారు ఉన్నత స్థానాలలోకి వెళ్ళడానికి అవకాశం యివ్వాలని పారిశ్రామికాభివృద్ధి, కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌కు ప్రధాని వ్రాసిన లేఖలో తెలియజేశారు.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలలోగల స్వతంత్ర హక్కును అమలు జరపాలనీ, ఆ పరిశ్రమలకు ప్రత్యేక కర్తవ్యాలను, లక్ష్యాలను నిర్దేశించాలనీ, వాటి అమలును బట్టి పరిశ్రమల పంచిచెడ్డలను నిర్ణయించాలనీ తెలియజేశారు.

ప్రధానమంత్రి తన ముఖ్య సహాయులందరికీ వారు నిర్వహించవలసిన కర్తవ్యాలపై ఇటీవల లేఖలు వ్రాశారు.

ప్రభుత్వం అమలులో వున్న కంట్రోళ్ళను ప్రభుత్వం కనిపెట్టి చూస్తూంటాయనీ, అవసరమైన వాటిని తొలగించాలనీ కోరారు.

ప్రభుత్వ రంగానివృద్ధికి ప్రైవేటు రంగంలో ఉత్సాహవంతులకు ప్రత్యేక కోటా యివ్వాలని కోరారు.

## బెంగుళూరులో బాష్పవాయు ప్రయోగం

### ప్రజలను చెదరగొట్టడానికి

బెంగుళూరు, ఏప్రిల్ 23

బెంగుళూరు కార్పొరేషన్ ఆఫీసుల వెనకవైపునగల పూరిగుడిసెల ప్రాంతంలో సుమారు 2000 మంది ప్రజలు గుమిగూడి పరస్పరం రాళ్ళు విసురుకొంటూండగా, వాళ్ళని చెదరగొట్టడానికి పోలీసులు 21బాష్పవాయు టూటాలను ప్రయోగించారు.

రాళ్ళు విసరడంవల్ల పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుతోసహా 18 మంది వ్యక్తులకు దెబ్బలు తగిలాయి.

ఈ సందర్భంగా 30 మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

ఆ ప్రాంతంలో అగ్ని ప్రమాదంవల్ల సుమారు 90 గుడిసెలు అంటుకుపోయాయి. ఫైర్ యింజన్లు రాకుండా అక్కడి గుమిగూడినవారు అడ్డుకొనుటంతో పోలీసులు వారిని అక్కడినుండి చెదరగొట్టవలసి వచ్చింది.

## గుంతకల్‌లో అగ్నిప్రమాదం

### 15 పాకలు దగ్ధం

గుంతకల్, ఏప్రిల్ 24

గుంతకల్ 9 వ వార్డులో గతరాత్రి 9 గంటలకు అగ్నిప్రమాదం సంభవించింది. నీటి కొరత కారణంగా నగరంలో అగ్నిని ఆర్పివేయలేక పోయినందున మొత్తం 15 పాకలు తగులబడి పోయాయి. వీటిలో నివసిస్తున్న పేదప్రజలు సర్వస్వం పోగొట్టుకొన్నారు. ఒక కుటుంబం రెండు వేల రూపాయలు పోగొట్టుకొన్నది. ప్రభుత్వం సహాయం కోసం యీ తీరును అర్థిస్తున్నారు.

# ఉత్తర ప్రదేశ్

# ప్రభుత్వ ధాన్య సేకరణ ఉత్తర్వుకు స్వతంత్ర పార్టీ వ్యతిరేకత

లక్నో, ఏప్రిల్ 23

ఉత్తర ప్రదేశ్‌లో ఐక్య శాసనసభ పార్టీ ప్రభుత్వం జారీచేసిన లేవీ ఆహార ధాన్యాల లేవీ ఉత్తర్వుపట్ల స్వతంత్ర పార్టీకార్యవర్గం ఆందోళన వెలిబుచ్చింది

ఉత్పత్తిదార్ల నుండి లెవీద్వారా ధాన్యం వసూలు చేయడంలో రాష్ట్రంలో అందరిపైనా ఒకే రేటును లెవీ విధించాలని కార్యవర్గం కోరింది.

"ధాన్యసేకరణపై స్వతంత్రపార్టీ వైఖరి స్పష్టంచేయ గలిగిన అవసరముంది. మామూలు పరిస్థితులలో దీనికి మేము వ్యతిరేకం కాని ప్రస్తుత అసాధారణ పరిస్థితులలో శాస్త్రీయ పద్ధతుల దీన్ని మేము అంగీకరించాము.

ప్రస్తుత రూపంలో ధాన్యసేకరణ ఉత్తర్వును అమలు జరిపితే ప్రభుత్వ ధాన్యసేకరణ ఉద్యమంలో పార్టీ పాల్గొనడం సాధ్యం కాదు."

ఈ లోగ ప్రభుత్వం ధాన్యసేకరణతో తమ పార్టీవారు ఎట్టి సంబంధం పెట్టుకోరాదని కార్యకర్తలకు స్వతంత్రపార్టీ ఆదేశించింది.

ప్రాధాన్యం యివ్వాలని పారిశ్రామికాభివృద్ధి మంత్రిని కోరారు.

ధరలు పెరిగిపోతున్నందుకు ఆందోళన వెలిబుచ్చుతూను, ఆర్థిక కంట్రోళ్ళ విధానాన్ని నమ్మకించి, తిరిగి రూపొందించాలనీ డిప్యూటీ ప్రధాన మంత్రికి వ్రాసిన లేఖలో తెలియజేశారు.

ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖకు బదులుగా ఏదేశీ మారకాన్ని కేటాయించిన తర్వాత ఆ కేటాయింపును ఆ మంత్రి వర్గం పూర్తిగా వినియోగించుకోవడానికి అవకాశం యివ్వాలని కోరారు.

దాన్య సేకరణ ఎన్నడులలో యేవైనా మార్పులుకావాలేమో ప్రభుత్వంపరిశీలిస్తున్నదని అన్నారు.

## మైసూర్‌కు బెంగాల్ పారిశ్రామికవారులు

### నిజలింగప్ప వెల్లడి

కలకత్తా, ఏప్రిల్ 24

మైసూర్‌లో పరిశ్రమలు పరిశ్రమలు నిర్మించడానికి అవకాశం వున్నదేమో పరిశీలించడానికి పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక వ్యాపారస్తుల బృందం మైసూర్‌లో పర్యటిస్తుందని మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడిక్కడ చెప్పారు.

కలకత్తాలో మూడురోజులుండి ఈరోజు మధ్యాహ్నం మద్రాసుకు వెళ్ళారు.

ఇక్కడి పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరిపినందుకు తనకెంతో సంతోషంగా వున్నదని అన్నారు.

కలకత్తాలో విదేశయాత్రికుల సమాచార కేంద్రాన్ని మైసూర్ ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేస్తుందని అన్నారు.

## వికేంద్రీకరణ ఆవశ్యకత

### నంబూద్రిపాద్ ప్రసంగం

పాల్ఘాట్, ఏప్రిల్ 23

పరిపాలనా యంత్రాంగంలో వికేంద్రీకరణ అవసరమున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ అన్నారు.

తిరువెగపురం పంచాయితీ నిన్న ఏర్పాటు చేసిన పౌర సన్మానంలో ప్రసంగిస్తూ జిల్లా అధికారులు, మంత్రులకు బదులు, పంచాయితీలు తమకుతామే గ్రామీణ ప్రజలసమస్యలను పరిష్కరించడానికి వీలుగా వికేంద్రీకరణ అవసరమని ఆయన అన్నారు.

పంచాయితీలచే భూమిశిస్తు వసూలు చేయించే సమస్య ప్రభుత్వం ఎరిలిస్తున్నదని ఆయన అన్నారు.

నిరుద్యోగ సమస్యను ప్రస్తావిస్తూ,ఐదాళ సంఖ్యలో లఘుపరిశ్రమలు ప్రారంభం అయితే నిరుద్యోగం పరిష్కరించబడగలదని అన్నారు.

పంచాయితీ యువకులు,నైపుణ్యంగలవారు లఘుపరిశ్రమలలో పెద్ద పెద్ద పెట్టుబడులు పెడుతున్నారనీ, అలాంటి అలవాటు నే కేరళ ప్రజలు అలవరచుకోవాలని అన్నారు.

పౌరసరఫరా చెక్కోట్టల సమస్యను ప్రస్తావిస్తూ వీటిని కొనసాగించాలా, లేక కొన్ని మార్పులు చేయాలా అని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు.

ధాన్య సేకరణ ఎన్నడులలో యేవైనా మార్పులుకావాలేమో ప్రభుత్వంపరిశీలిస్తున్నదని అన్నారు.

# గుత్త పెట్టుబడిదార్లపై ఆంక్షలకు విముఖత

## హజారి సిఫారసులు అమలుజరపటం సాధ్యంకాదని కేంద్ర ప్రభుత్వ వాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

గుత్తపెట్టుబడిదార్లపై ఆంక్షలు పెట్టాలనీ, పరిశ్రమాధిపతులకు నూతన పరిశ్రమలు స్థాపించేందుకు యిచ్చే లైసెన్సుల విషయంలో ప్రభుత్వం పెండర్ల పద్ధతిని అనుసరించాలని, ప్రొఫెసర్ హజార

ఆర్. టి. సి

# 'యునైటెడ్ యాక్షన్ కమిటీ' తతంగం

## కార్మికోద్యమంలో

## శ్రీ పి. రామమోహనరావు సైంధవ పాత్ర

ఆర్. టి. సి. కార్మికుల ప్రతినిధిగా గుర్తింపబడి, కార్మికుల హక్కుల సాధనకు అనేక పోరాటాలు సాగిస్తూవచ్చిన ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్‌కు వ్యతిరేకంగా యునైటెడ్ యాక్షన్ కమిటీ అనే పోటీ సంస్థను ఏర్పాటుచేసి కార్మికోద్యమ విచ్ఛిత్తికి పూనుకున్న శ్రీ పి. రామమోహన్‌రావు సైంధవపాత్ర ఈ క్రింద వివరించబడింది

రూపాయి మూలకం విలువ తగ్గినపరిణామం దరలు విపరీతంగా పెరిగి కార్మికుల నిజ వేతనాలు తరిగి సతమత మవుతున్న సందర్భంగా, పెరిగిన ధరలకనుగుణ్యంగా 30% జీవనాధారిక భృతిని కల్పించాలని ఆర్.టి.సి. కార్మికుల ఏకైక యూనియన్‌గా గుర్తింపబడిన ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ గత ఆగస్టు నుండి డిమాండ్ చేస్తూంది ఆ కోరికను సాధించుటకు తీవ్ర ఆందోళనలు, నిరాహారదీక్షలు, ప్రదర్శనలు, జరిపింది. చివరకు కాంప్రోమైజ్ మొండి వైఖరి కారణంగా మే 9 నుండి నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించి ఈనెల 13 వ తేదీన సమ్మె నోటీసును గూడ ఇచ్చింది. అన్నిడిపోలలోనూ, వర్క్‌షాపులలోనూ సమ్మెకు సన్నద్ధమవుతున్నారు. ఆర్. టి. సి. కార్మికుల ప్రయోజనాలను, డేమాన్ని అభిలషించు వారందరూ వ్యక్తిగత విభేదాలను, ఆంతరంగిక వివాదాలను ప్రక్కకుపెట్టి 16000 మంది కార్మికుల శ్రేయస్సుకోసం ఐక్యతతో యూనియన్ పిలుపును హృదయ పూర్వకంగా బలపరిచి అమలుజరపవలసి వుంటుంది.

కాని, దురదృష్టవశాత్తు. ఆర్. టి. సి. కార్మికోద్యమంలోనే వుంటూ, సిటీ బ్రాంచికి సెక్రటరీగా వుంటూ, హైదరాబాద్ బ్రాంచి కమిటీని తనవలనుబడి క్రింద చేర్చుకొని శ్రీ రామమోహనరావు నేడు మాతృసంస్థపైననే తిరుగుబాటు ప్రారంభించాడు. దవాయింపుతోనో, ఏదోవిధంగానో యంప్లాయీస్ యూనియన్ స్వాధిపత్యాన్ని పొందాలని గత కొన్ని సంవత్సరాలుగా జానుపడినపాట్లు నన్నున కుట్రలు, చేసిన అరాచక దర్యలు విఫలం కాగా, భగ్నమనో రథుడై ఆర్. టి. సి. కార్మికులు జీవన్మరణ పోరాటానికి సిద్ధమవుతున్న యీ సమయంలో ఉద్యమాన్ని వెన్నుపోటు పొడవ సమకట్టాడు శ్రీ రామమోహనరావు.

యూనియన్ పిలుపునందుకొని మార్చి 11-న అత్యవసర- ఆర్. టి. సి. కార్మికుల సమ్మె జరిపి అపూర్వ ఐక్యతను ప్రదర్శించిన సందర్భంలో, చివరి నిమిషాన తన కార్మికులకే ద్రోహం చేసింది పోటీ కార్మిక సంఘాలకు చెందిన అదే నాయకత్వం కదా!

కేంద్ర నాయకత్వంపై, ఆర్. టి. సి. యంప్లాయీస్ యూనియన్ పైన నీడమైన, తీవ్రమైన దాడి, దుష్ప్రచారాన్ని తానూ తన తాబేదారులు గత రెండు, మూడు ఏండ్లగా సాగిస్తునే వున్నారు, కేంద్ర నాయకత్వానికి పోటీగా వ్యవహరించ ప్రారంభించారు.

సిటి, హైదరాబాద్ బ్రాంచి ఏరియాలలో కార్మికుల బాధలనివారణకంటె తనకాలాన్ని, బలాన్ని కేంద్ర నాయకత్వంపై పోరాటానికి వినియోగించడంవల్ల అతని పై నమ్మకం క్రమంగా కార్మికులలోన్నన్గిల్లింది. ఆరెండు బ్రాంచీలలో కార్యవర్గ సమావేశాలుగాని, బ్రాంచి కౌన్సిల్ సమావేశాలుగాని రెండుసంవత్సరాలుగా జరపకుండా, నియంతృత్వ పోకడలు ప్రారంభించాడు. తన కాలికింద యుక్క నెమ్మదిగా కొట్టుకు పోతుందని, తన ఉనికిని నిలబెట్టుకొనుటకు గాను పెద్ద ప్లాను వేశాడు, అదే యునైటెడ్ యాక్షన్ కమిటీ ఏర్పాటు.

27.3.67 న హైదరాబాద్‌లో తన నాయకత్వాన ఆర్.టి.సి. కార్మికులచన్ను అనే తలతనుఏర్పాటుచేసి అందులో ఐ.యన్. టి. యు. సి. నాయకత్వానున్న ఆర్.టి.సి. నేషనల్ వర్కర్సు యూనియన్‌తోను, శ్రీపేమల జగన్నాథరావు (ఐ. ఎన్.టి.యు.సి) నాయకత్వాన వున్న మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్‌తోను దాపోటుంగా చేతులుకలిపి, ఎంప్లాయీస్ యూనియన్‌పై ధ్వజమెత్తాడు. నాయకత్వాన్ని వెదజల్లాడు. తిట్టించాడు. నిందించాడు. అనంతరం జరిగిన ప్రదర్శనలో "హై హై క్యాహూనా మజ్దూర్ మర్‌గయా, "రాజమిలు మర్‌గయా" నినాదాలు ఇప్పించాడు. ఆర్. టి. సి. కార్మికోద్యమంలో చిచ్చుపెట్టి ఎంప్లాయీస్ యూనియన్‌ను అణగదొక్కాలని నిత్యం కలలుగంటున్న ఐ. యన్.టి.యు.సి. వారికి యిదొక వరప్రసాదం. వారికి కావలసింది కార్మికుల కోరిక నెరవేరటంగాను, యంప్లాయీస్ యూనియన్ దెబ్బ తినటమే. 80% జీవనాధారిక భృతిసాధనకు శ్రీ పి. రామమోహన్-తాను మొత్తం ఎంప్లాయీస్ యూనియన్ అధినేతగా పోజు పెట్టి, కార్మికులలో స్థానంలేని ఐ.యన్. టి.యు.సి నాయకత్వంతో కలసి, యిదే ఐక్య వేదిక- అంటూ తతంగం ప్రారంభించాడు. అదే అతని ఎతనానికి నాందిగూడ అయిందని గుర్తించలేక పోయాడు.

27.3.67 న ఏర్పాటు చేసిన తన యునైటెడ్ యాక్షన్ కమిటీలో వున్న దెవరు? నూపల్ వైశ్య సంఘం, మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్, ఆర్. టి. సి. నేషనల్ వర్కర్సు యూనియన్ - దాని పేరుతోనే యంప్లాయీస్ - యూనియన్‌కు పోటీగా ముఖ్యసంస్థకి మెమోరాండం యిచ్చారు. 6 వ తేదీన ఒక ఊరేగింపు తీసి యూనియన్ నాయకుల నిరాహారదీక్ష చేయు శిబిరం పై రాళ్ళు విసిరించారు. ప్రభుత్వంగాని కార్పొరేషన్‌గాని తమ "ఐక్యతా కమిటీతోనే సంప్రదింపులు జరిపి అగ్రిమెంటు చేసుకోవాలన్నారు. ఆ కమిటీ కార్యాలయాన్ని తన స్వగృహంలోనే పెట్టాడు.

న్యాయమైన కోరికలను సాధించుటకు యూనియన్ యిచ్చిన కార్యక్రమాన్ని పట్టుబట్టి తన బ్రాంచీలలో ఆమలు జరపకుండా ప్రతిబంధించాడు ఆ విధంగా కార్మికులలో ఆయన పాత్రను బహిర్గతం చేసుకున్నాడు. అమరు జరుపుతున్న కొలిబి బి.యస్.టి.యు సి. మీద ఆధారపడే దుస్థితికి దిగజారాడు. కృష్ణా - గుంటూరు డివిజన్లలో వర్యటన చేశాడు. ఆయనకు "ఘన స్వాగతం" చెబుకుండి బి యన్.టి.యు సి వారే. విందులు విహారాలు వారితోనే. మిలిటెంటు పరజాలంతో ఈ ప్రాంతాలలో కొందరిని తన అనుచరులుగా యిన్నాళ్ళుగా అట్టుకున్నా కొందరు కార్యకర్తలకు రామమోహన్ నిజస్వరూపం అర్థమయింది. యూనియన్‌ను విచ్ఛిన్నం చేయటం, బి.యన్. టి యు సి.ని బలపరచే అతని వర్యలను ముఖ్యం కడిగిపెట్టున్నారు. కార్మిక ద్రోహి పాత్రను విరమించమని హెచ్చరికలు చేశారు.

కేంద్రకమిటీ రామమోహన్‌పైనా, అతని గ్రూపుపైనా తీసుకున్న సస్పెన్షన్ చర్య యూనియన్ క్రమాన్ని ఆరించే ప్రతివారి ఆమోదాన్ని పొందింది. అందువలననే, అతడు తన కేంద్రమైన సిటీలోనే దిల్‌సుక్‌నగర్, నికింద్రాబాద్, సెంట్రల్ వర్క్‌షాపు సిటీ డిపోలలో సభనే జరుపలేక పోయాడు. తన అనుచరుడు సయ్యద్ ఉస్మాన్ మహబూబ్‌నగర్ వెళ్ళి, కస్సీనగర్‌ను మీటింగు ఏర్పాటు చేయమనికోరితే సెంట్రల్ కమిటీచేత సస్పెండు చేయబడి బాధ్యతలను కోల్పోయిన ఉస్మాన్ ఆదేశాన్ని ఆ కస్సీనగు నిరాకరించాడు.

ఏప్రిల్ 9 వ తేదీన యునైటెడ్ యాక్షన్ కమిటి సమావేశం జరిగినట్లు. అందులో కార్మికుల కోరికను సాధించుటకు మే 4 న గాని, ఆ తర్వాత ఏ రోజునుంచైనా సమ్మె చేయాలని నిర్ణయించినట్లుగా ప్రకటించబడింది. అందులో గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాలలోని ఐ. యన్. టి. యు. సి. కి చెందిన ఆర్. టి. సి. నేషనల్ వర్కర్సు యూనియన్ లేదు. నూపల వైశ్యుల్లో అసోసియేషన్ లేదు. పట్టుమని హైదరాబాద్‌లో 50 మంది సభ్యత్వంలేని మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్, ఐ. యన్ టి. యు. సి, హైదరాబాద్ శాఖయగు స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియన్ మిగిలాయి, ఇవి ఇతని ఐక్యతా వేదికమీద మిగిలిన సంస్థలు.సిటీ ప్రాబల్యం, పటుకుబడి ఆర్. టి. సి. కార్మికులలో ఎంత వుందో అందరికిగించే.

నిజంగా, తీవ్ర సమ్మె చేయాలని తలపెట్టుచున్నారా అయితే,యునైటెడ్ కమిటీయాక్షన్ తరపునయింతవరకునమ్మెనోటీసుయిచ్చినట్లుగా లేదు ఇక ఆర్. టి. సి. నేషనల్ వర్కర్సు యూనియన్ అందరికంటె ముందుగానే 11.4.67 నుండే సమ్మె చేస్తానన్న శ్రీ పేమల జగన్నాథరావుగారి సంఘం 11 నుండి 17 వ తేదీకి ఆ తర్వాత నిరవధికంగా సమ్మె వాయిదా వేసుకొనివుంది.

ఇటి పరిస్థితులో గూడ కేంద్రయూనియన్ నాయకత్వం నిబ్బరంగా పట్టుదలతో సమ్మె సన్నాహాలు సాగించుతుంది. రామమోహన్ యొక్క సైంధవపాత్రను, ఆ దరణలో సంఘంలోఆనైక్యతనుతెచ్చిగొట్టినందు వ్యతిరేకంగా చేతులుకలిపి కార్మిక ఐక్యతా శక్తిని బలహీనపరచి పరోక్షంగా పేనేజిమెంటుకు తోడ్పడుతున్న ఇతని విద్రోహ వైఖరిని కార్మికులు తీవ్రంగా ప్రతిఘటించుతున్నారు. సరైన ప్రాతిపదిక మీద, సమ్మెనోటిస్కిచ్చిగా చేరగోడు యితర సంఘాలతోయూనియన్ సంప్రతింపులుజరుపుతున్నది కార్మికుల ప్రయోజనాలను కాంక్షించే అన్ని శక్తులతోనూ కలసి, మే 9 న సమ్మెను జయప్రదంగా చేసి, కాంప్రోమైజ్ మొండి వైఖరిని ఎదుర్కొని న్యాయమైన కోర్కెను సాధించి తీయుతుంది.

శ్రీ రామమోహనరావు నాయకత్వాన ఉన్న ఈ సంఘం యునైటెడ్ యాక్షన్ కమిటీయా? లేక విడిపోయిన గ్రూపుల ఐక్యతా?

వీరు సాగిస్తున్న కార్యకలాపాలు పేనేజిమెంటుకు వ్యతిరేకంగానా? లేక గుర్తింపబడిన యూనియన్ నాయకత్వం పైనా? వీటికి సమాధానాలను కార్మికులు ఈ పాటికి సంపూర్ణంగా గ్రహించే వుంటారనటంలో సందేహించాల్సిన పని లేదు. శ్రీ రామమోహనరావు ప్రభుత్వం అనుసరిస్తున్న కార్యకలాపాలు పోటీ సంస్థలను పెంచుటకు దానికి. యూనియన్ నాయకత్వానికి వ్యతిరేకంగా మాత్రమే సాగుతున్నాయని వారి అవరణే స్పష్టంగా తెలుపుతున్నది.

## విజయవాడలో ఆర్.టి.సి./బ్రాంచిలో సమ్మె సన్నాహాలు

విజయవాడ, ఏప్రిల్ 24

నిన్న సాయంత్రం 6 గంటలకు ఎ. పి. యస్. ఆర్. టి. సి. యంప్లాయీస్ యూనియన్ కృష్ణాబ్రాంచి కౌన్సిలు సమావేశం విజయవాడలో శ్రీ ఇ. కన్నయ్య అధ్యక్షతను జరిగింది, సమావేశానికి కౌన్సిలు సభ్యులే గాక అన్ని డిపోల కమ్యూనిస్టుగూడ హాజరైనారు.

బ్రాంచి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు ఏలూరులో ఈనెల 11 వ తేదీన జరిగిన కేంద్రకమిటీ చేసిన సమ్మెనిర్ణయాలను గురించి శ్రీయుతులు రామమోహనరావు వర్తిరాలపై తీసుకొన్న క్రమశిక్షణా చర్యలగురించి, 20 వ తేదీన జరిగిన కార్యావరణ కమిటీ నిర్ణయాలను వివరించారు. కార్పొరేషన్ పై ఖరీలో ఏ మీ మూప్పు లేనందున మే 9 నుండి సమ్మె కు సన్నద్ధం కావాలని దానికి అన్ని డిపో కమిటీలు ఇప్పటికంటే సిద్ధం కావాలని ఉద్బోధించారు. కేంద్ర కమిటీ నిర్ణయం పై శ్రీయుతులు యం. యం ఆర్. మూర్తి యస్ వి. సత్యం, బస్తుల వెంకటేశ్వరరావు వి. రామారావు కోవెలమూడి వెంకటేశ్వరరావు. పొట్టూరిబ్రహ్మానందరావు మాటాడారు, తర్వాత పై నిర్ణయాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

కేంద్ర కార్యావరణ కమిటీ నిర్ణయాల సారంగా ఏప్రియల్ 29 నుండి మే 4 వరకు "సమీకరణ వారోత్సవం" నిర్వహించవలసి, ఆ వారం అంతా కార్మికులంతా సమ్మె బాధ్యతలు భరించాలని ప్రతిపోలోను యాక్షన్ కమిటీలు ఏర్పాటుచేయాలని, స్థానిక కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల పురప్రముఖుల సహకారాన్ని అర్థించాలని, బహిరంగసభలు, ప్రదర్శనలు ఏర్పాటుచేయాలని సమ్మె విధికి విరివిగా విరాళాలు వసూలుచేయాలని నిర్ణయించారు.

కేంద్రకమిటీకి. బ్రాంచికమిటీకి సమ్మె నిర్వహణకుగాను అన్ని డిపోకమిటీలు కలిసి రు.1000-00 లను మే 4 వతేదీలోగా యివ్వాలని నిశ్చయించారు

డిపోస్థాయిలో ఆర్. టి. సి. లోని యూనియన్ సంఘాల కార్యకర్తలను, సభ్యులను గూడా సమ్మెలో సమీకరించ వలసిందిగా కోరుటకు, వారు కలసివచ్చిన మేరకు యాక్షన్ కమిటీలో వారికిగూడ ప్రాతినిధ్యం యివ్వాలని ఆంగీకరించింది.

బ్రాంచి నాయకులు అన్ని డిపోలు పర్యటనచేసి. కార్మికులందరిని సమ్మెకు అయత్తం చేయాలని నిశ్చయించారు.

## కేంద్ర ఉద్యోగుల శెలవులు, పనిగంటల పరిస్థితిపై పరిశీలన

### హోం మంత్రిత్వ శాఖకు కేంద్ర మంత్రివర్గ ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ప్రభుత్వ కార్యాలయాల్లో పని గంటలను వారాంతరపు శెలవుల పరిస్థితిని మొత్తంగా పరిశీలించ వలసినదిగా కేంద్ర మంత్రివర్గం హోం మంత్రిత్వ శాఖను ఆదేశించింది.

ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల్లో నెలకు ఒక శనివారం శెలవు ప్రకటించడానికి మాదు రెండు శనివారాలు శెలవు ప్రకటించాలన్న ప్రతిపాదనపై నిర్ణయాన్ని వాయిదావేస్తూ మంత్రివర్గ సమావేశం కొద్దిరోజులక్రితం ఈ నిర్ణయం గైకొన్నది.

ఈ శెలవుల గురించి పే కమిషన్ చేసిన సూచనను మంత్రివర్గం కేంద్ర ప్రభుత్వోద్యోగుల స్టాఫ్ కౌన్సిల్‌కు పంపింది. నెలలో రెండుశనివారాలు శెలవులు ప్రకటించాలో లేక అంతకు పూర్వంవలెనే శనివారంనాడు ఒక పూట కార్యాలయం వుండే పద్ధతిని ఎంచుకొంటారో తెలుపవలసినదిగా కోరింది. దీనిపై స్టాఫ్ కౌన్సిల్ నెలలో రెండు శనివారాలు శెలవులు వుండాలని కోరింది.

ప్రభుత్వోద్యోగులకు సంవత్సరానికి 16 రోజులు శెలవులు ఉన్నాయనీ, ఇవిగాక 15 ఇతర అప్షనల్ శెలవులు వున్నాయనీ వీటిలో ఉద్యోగి రెండు రోజులపాటు తన కిష్టమొచ్చిన పండగ సందర్భాలలో శెలవులు తీసుకోవచ్చుననీ, ఇన్ని ఎక్కువ శెలవులు ప్రపంచంలో వేరా కొద్ది దేశాలలోనే వున్నాయనీ ప్రభుత్వం భావించింది. కాగా శెలవుల సంఖ్యను తగ్గించి, అప్షనల్ శెలవుల సంఖ్యను పెంచి, ఉద్యోగులు ఈఅప్షనల్ శెలవులను హెచ్చుగా వాడుకొనే అవకాశం కల్పించాలని ఈ సమావేశంలో ఒక సూచన వచ్చింది.

1962 లో దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించినప్పుడు కేంద్రప్రభుత్వోద్యోగుల పనిగంటలలో మరొక అరగంట పెంచాలని ఈ శెలవుల విషయంలో కేంద్ర ప్రభుత్వం మరో నెలలో నిర్ణయం గైకొననున్నట్లు తెలుస్తున్నది.

## ఆంధ్ర యూనివర్శిటీ యం. టెక్ ఫలితాలు

వాల్తేరు, ఏప్రిల్ 24

ఆంధ్ర యూనివర్శిటీ యం. టెక్ (కెమికల్ ఇంజనీరింగ్) పరీక్షలో మొదటి సంవత్సరం లిఖిత పరీక్షలో పాసైన అభ్యర్థుల, పేపర్ ఆమోదించబడి యం. టెక్ డిగ్రీ అర్హులుగా ప్రకటించబడిన విద్యార్థుల నెంబర్లు ఈ దిగువ యివ్వబడ్డాయి.

283 (ఏప్రిల్ 1966)
233 (ఏప్రిల్ 1966)
1725 (ఏప్రిల్ 1966)

## మార్క్సిస్టు నాయకులు పునరాలోచించు కుంటారా?

(2 వ పేజీ తరువాయి)

దేశ వైదేశిక విధానాన్ని తీవ్రప్రమాదంలో పెడ్తేయనూ, భారతదేశాన్ని అమెరికాకు దగ్గరగా నెట్టజూచే మితవాదుల కుచమోగ పడేందుకూ, భారత కమ్యూనిస్టుపార్టీ మీద దాడిచేసేందుకు బోహనంచేస్తాయి" అని తెలియజేయటం జరిగింది.

ఈ లేఖకు సమాధానంలేదు.

1959 సెప్టెంబరు 8 వ తేదీన క్రామ్రేడ్ ఆజయ్ ఘోష్ లేఖ వ్రాస్తూ "చైనా ప్రజా రిపబ్లిక్ భారత ప్రభుత్వాలమధ్య అభిప్రాయాలను ఎప్పటికప్పుడు వ్యక్తం చేయకొని సంప్రదింపులు కొనసాగించేందుకు కొన్ని పద్ధతులు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఏమాత్రం ఆలస్యం జరిగినా ఆ అనన్యపుల్లా చైనా వ్యతిరేకంగా శత్రువాదం రెచ్చగొట్టజూచే శక్తులకే సహాయపడుతుంది. ఆంగ్లో అమెరికన్ శిబిరంలోకి భారత దేశాన్ని లాగజూచే వారికుపయోగ పడుతుంది. ఈ పరిణామం ఆసియా ఫెడరేషన్ దేశాల సౌభ్రాతృత్వానికి, శాంతి లక్ష్యానికి తీవ్రవ్యతిరేకం కలిగిస్తుంది. అంతేకాక కాంగ్రెస్‌లోని అభ్యుదయ కాముకులకు వ్యతిరేకంగానూ, ప్రజా స్వామ్యానికీ మా పార్టీకి వ్యతిరేకంగానూ దేశభక్తులు, జాతి ప్రయోజనం పాటుకో మితవాద శక్తుల దాడికి సహాయ పడుతుంది" అని హెచ్చరించాను.

ఈ లేఖకూ సమాధానంలేదు.

భారత చైనా సరిహద్దుల కమ్యూనిస్టు పార్టీ మొదట నుండి తీసుకున్న వైఖరి అంగీకరించుకోవటానికివీలు సమాయ పడకపోయింది. ఈ సమస్యను అన్నివర్గ అల్లాయిస్తోనూ పార్టీలోనే కొన్నిదేశ పక్షాలతోనూ పరిష్కారాన్ని కమ్యూనిస్టుపార్టీ ఆలోచించలేదు గజనీగోరీల దండయాత్రలు, మహాభారతం, మంచూ చక్రవర్తుల చరిత్రలు వాతచిహ్నాలు బూజు దులిపి బయటికిలాగి పరిష్కరించాలనుకోలేదు. వర్తమాన, భవిష్యత్తు చరిత్ర అవసరాలకు అనుగుణ్యంగా ఈ సమస్య పరిష్కారాన్ని ఆలోచించటం జరిగింది. ప్రపంచ శాంతిని పోషిస్తు శిబిరాలన్నీ శక్తివంతం చేసే దృక్పథంతోనూ ప్రజాతంత్ర విప్లవోద్యమాల పురోగతిదృష్టితోనూ దీన్ని ఆలోచించటం జరిగింది. ఆనాడు విడివాడ నాయకులు దేశ సమాన్యుల దగ్గర పెట్టుకుని ఊరూరా పార్టీ సభ్యులో కలగించిన గందరగోళం ఏ దృష్టితోనో అర్థం చేసుకుంటే మంచిది.

'అభివృద్ధి నిరోధక బూర్జువా నాయకత్వం వహించే' భారత ప్రభుత్వంతో సరిహద్దు తగాదా వచ్చిందినరే. 50 యేళ్ళక్రితం సోషలిస్టు విప్లవం విజయంపొంది కమ్యూనిస్టు వ్యవస్థలో కాలుపెడుతున్నసోవియట్‌తో గూడా చైనాకు సరిహద్దు పెచీ ఎందుకు వచ్చింది? 16 వేలవదరపుకిలోమీటర్లభూభాగం వదిలితేనేగాని పరిష్కారంగాని పేచీసోషలిస్టు మంగోలియాతో దేనికి వచ్చింది? కురిల్ దీవుల విషయంలో జపానను రష్యా మీద రెచ్చగొట్టవలసినంత విప్లవ బాధ్యత మావోగారి కెందుకు కలిగింది? చైనా భద్రతకు పక్కలో బల్లెంగానూ, వియత్నాంలో అమెరికన్ సామ్రాజ్యవాదుల వైకాకృత్యాలకు ఉపకరించే స్థావరాలు గా నూపున్న హాంకాంగ్, మకావో, ఫార్మోజాల చారిత్రక గ్రంథాలూ. సరిహద్దు సమస్యా బయటికి రావెందుకని?

సరిహద్దు సమస్యనుకమ్యూనిస్టుఉద్యమం ముందున్న నేటి ప్రధానలక్ష్యదృష్టితో పుంచుకొనిఆలోచించటం వల్లనే "రివిజనిస్టుల నిజస్వరూపం" అనే పీపుల్సుడైలీవ్యాసానికిసమాధానం యిస్తూ కామ్రేడ్ డాంగే ఒక సూటి ప్రశ్న వేశారు. "అక్టోబరు 20వ తేదీనమేదాడి దుందుడుకుతనంతోరూపిన పొరపాటుకాదా? మరి మీ ఆకస్మిక యుద్ధవిరమణా - అదే పొరుతుంది? ఆ పొరపాటును - పాక్షిక సద్దుబాటైనా - మంచిగా సద్దుకోవటమేగదా!

"నిజంగా ఈ నిర్ణయానికి మిమ్మల్ని అభినందిస్తున్నాం. మీ ఆంతట మీరుగా తీసుకున్న యుద్ధ విరమణకు అనుగుణ్యంగా తదుపరి చర్యలు తీసుకోమని కోరుతున్నాం. బుల్లెట్లుబులెట్లన్ యుద్ధాన్నీవూర్తిగావిరమించకొని కొలంబో ప్రతిపాదనల సంగీకరించి వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోగోరుతున్నాం" అని కామ్రేడ్ డాంగే విజ్ఞప్తి చేయటం జరిగింది.

ఈ విషయాలన్ని చెప్పినమీదట సరిహద్దు తగాదాలో చైనాదే తప్పనీ భారత ప్రభుత్వం ప్రమేయంలేదనీ ఏరోపణలూ లేవనికాదు. భారత ప్రభుత్వం అవలంభించే విధానాలలో పొరపాట్లు విమర్శించటంలో కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడూ వెనుకాడలేదు. మాస్కో మహాసభలో యిచ్చిన కామ్రేడ్ అజయ్ ఘోష్ ఉపన్యాసంలోనూ, కమ్యూనిస్టుపార్టీ తీర్మానాలు, ప్రకటనల్లోనూ అవివరాలన్నీ వున్నాయి.

బూర్జువా ప్రభుత్వం మార్క్సిస్టు లెనినిస్టు అవగాహనతో సరిహద్దు సమస్యను పరిష్కరించుకుంటుందనే భ్రమ చూపు లేదు.

బూర్జువా జాతీయతదానికి సహజలక్షణం కాని ఒక సోషలిస్టు ప్రభుత్వాని కది అవలక్షణం.

విశాలమైన కమ్యూనిస్టు ఉద్యమాల లక్ష్యాలను దృష్టిలో వుంచుకుని ఈ సమస్యపై చైనా నాయకత్వం వ్యవహరించవలసివచ్చినప్పుడు విమర్శ. అదే కమ్యూనిస్టు ఉద్యమాన్ని కలవర పరచింది.

### కొలంబో ప్రతిపాదనలు

కొలంబో ప్రతిపాదనలను చైనా మూర్తప్రాయంగా అంగీకరిస్తున్నానని ప్రకటించిన వ్యక్తు భారత ప్రభుత్వం అంగీకరించదని వాదించింది అభిప్రాయపడ్డారు. చైనా నాయకులు గూడా అదే అభిప్రాయపడి వుంటారు. అంగీకరించవద్దని బాగా వత్తిడి తెచ్చినమితవాద వర్గాలు మన దేశంలో లేకపోలేదు. ఆ సమయంలో ఆశక్తులు చాలా చురుకుగానే పని చేశాయి గూడా. కాని భారత ప్రభుత్వం కొలంబో ప్రతిపాదనలు అంగీకరించింది. ఆ తర్వాత చైనామిరుగాయింపులు పెట్టింది. తిరిగిప్రతిష్టంభనపేర్పడింది. మరొక మహత్తరఅవకాశాన్ని చైనా చేజేతులా జారవిడిచింది. ఈరోజు అ కొలంబో రాజ్యాలలో మూడు రాజ్యాల అధినేతలు అధికారంలోలేరు.

కమ్యూనిస్టుపార్టీ 1962 అక్టోబరు 20 న చైనా దాడిచేసి 70 మైళ్లనరికిహస్తువాటి వచ్చిన సమయంలో దేశ రక్షణకు ప్రాధాన్యత యిచ్చింది. కొలంబో ప్రతిపాదనలనుఉభయ ప్రభుత్వాల ముందుంచినప్పుడు ఆప్రతిపాదనలను అంగీకరించిన భారత ప్రభుత్వాన్ని అభినందిస్తూ, చైనా ప్రభుత్వం మినహాయింపులు పెట్టటం మంచిగాదనీ ఆ ప్రాతిపదికమీద పరిష్కారానికి కూర్చోమనీ విజ్ఞప్తిచేయటం జరిగింది. చైనా మొండివైఖరివల్ల ప్రతిపాదన కొనసాగకపోగా, కొలంబో రాజ్యాధినేతలు మారటం—పరిస్థితుల మార్పును గమనించి ఉభయ దేశాల ప్రయోజనం దృష్ట్యా సంప్రదింపులకు భారత దేశాన్నే పొరవటికొనవలసిందిగా కోరటం జరిగింది.

1962 అక్టోబరు నవంబరు మాసాల్లో శాంతియుత పరిష్కారానికి ఏలుపు ఇవ్వలేదన్నా, కొలంబో రాజ్యాల ప్రతిపాదనను చైనా నిర్ద్వంద్వంగా అంగీకరించక పోయినందుకు ఎమర్చింది అవిపాప్తి తప్పుగాను, ఇంటికి నిప్పంటుకుంటే మంటను చల్లార్చుకుంటానే కప్పు వేయటం ప్రారంభించే సూక్ష్మబుద్ధి మాకో లేకపోవచ్చు

ఈరోజుకైనా వాస్తవాలను దృష్టిలో వుంచుకొని సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని ఆలోచించాలి. రాష్ట్రపతి రాధాకృష్ణన్ చెప్పినా, రివిజనిస్టులు చెప్పరనీ రాజును మించిన రాజభక్తులనీ మమ్మల్ని పిడివాదులు విమర్శించారు. చైనా దాడి సమయంలో అలీన విధానానికి తిలోదకాలిచ్చి సామ్రాజ్యవాద సైన్యాలను దేశంలో దింపాలన్న శక్తులతో చాటుగా మంతనాలాడి మిలిటరీఆందతో యుద్ధసన్నద్ధ మంత్రివర్గంకోసంప్రయత్నించిన వారేస్తానాలో పరిష్కారం చేసుకుంటామని చెప్పవచ్చు. గుప్త వ్యాపారాన్ని, పోత్సహించే కాంగ్రెసు నాయకులు సోషలిజాన్ని గురించి మాట్లాడినట్లు టిబెట్ స్వాతంత్ర్యాన్ని ఎరికించాలని వారు చైనాతో సంప్రదింపులు ప్రారంభించవచ్చు. అయితే బాధ్యతగల కమ్యూనిస్టు పార్టీ సరైన ఒక నినాదంవెనుక ప్రజాభిప్రాయాన్ని సమీకరించి దాన్నిసాధించవలసి వుంటుంది, ప్రవక్తల హితోపదేశాలుకాదు పార్టీ నినాదాలు పని పరిస్థితుల వాస్తవాన్ని వివరించి ప్రజలను సమీకరించవలసివుంటుంది. కొలంబో ప్రతిపాదనల మీద అభిప్రాయం చెప్పటంమాని సంప్రదింపులు ప్రారంభించమని కేకలు వేస్తే వాటికి విలువ ఎంతవుంటుంది!

చైనాలో సంఘర్షణలో దేశరక్షణ సమస్య ప్రాధాన్యత వహించినా ప్రజల హక్కులను కాపాడే విషయంలో కమ్యూనిస్టు పార్టీ వెనకాడలేదు. పోరాటాలకూ వెనకాడలేదు. యుద్ధవిరమణ జరిగిన కొద్ది కాలానికే 1963 ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మోర్చా బడ్జెటు గుప్త వర్గాల దాడిగా పరిగణించి తిరుగు దాడికి సన్నాహంచేసింది. దాని పర్యవసానమే పార్లమెంటు ముందు లక్షమందికి మించి సమీకరించి చేసినఅపూర్వ ప్రదర్శన నిర్బంధ పొదుపు ఉద్యమం, బంగారు నియంత్రణలో మార్పులు, వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం రద్దు జరిగిందెప్పుడు? వీటికి బాధ్యులైన మంత్రులు పదవీ భ్రష్టులయిందెప్పుడు?

1962 చివరి భాగంలో అభివృద్ధి నిరోధక శక్తులు కేంద్ర ప్రభుత్వ పౌండిక స్వరూపంలో పాక్షిక మార్పు తీసుకురావటంలో విజయం పొందాయని శ్రీనంబూద్రిపాద్ వ్రాశారుగదా! అమార్పుకు పుణ్యం కట్టకోవటంలో చైనా నాయకుల పిడివాద రాజకీయాలు గూడా పాలు పంచుకోవలసి వుంటుందని వర్తిత చెబుతూనే వుండిగదా!

ఆ సంక్షోభంలో తీవ్రదశ దాటిన తర్వాత అతివాద శక్తులు తిరుగు దాడి చేశాయని, దీని ఫలితంగా 1963 లో ప్రభుత్వ పౌండిక స్వభావంలో మార్పు వచ్చిందనీ, మితవాదశక్తుల్లో కరుడుగట్టిన వాళ్ళు భర్తరపు చేయబడ్డారనీ నంబూద్రిపాద్ వ్యాఖ్యానించారుగదా? ఈ తిరుగు దాడి చేసిన అభ్యుదయ శక్తుల్లో ప్రధాన పాత్ర ఎవరిది? యంత్రాలకు చింతకాయలు రాలుతాయా! అన్నట్లుపనిచేయగలదా? జిల్లీలో విండ్సర్‌వప్లీస్ కూర్చుని అడుగులువేసిన వయసులు లెక్కగట్టి పార్లమెంటుముందు ప్రదర్శనలో పదిహేనువేలుంటారా అని కనుక్కున్నవాళ్ళకు కాకమ్మ కబుర్లు చెప్పిన వాళ్లదికాదుగదా! కీలకమైన జాతీయతనినాదాల వెనక లక్షమందికి పైగా పార్లమెంటు భవనంముందు ప్రదర్శనను నిర్వహించిన వారిదే ప్రధాన పాత్రగా ఇప్పుడైనా అంగీకరిస్తారా?

### భారత్-పాక్ సమస్య

ఇండో పాక్ సమస్యను గూడా పరిశీలిద్దాం. భారత ప్రభుత్వ అలీన విధానాన్ని సోషలిస్టుదేశాలతో మైత్రిని దెబ్బగొట్టే సామ్రాజ్యవాదులపైపు లొంగగొట్టే ప్రయత్నంలో భాగమే పాకిస్తాన్‌ను భారతదేశంపై సామ్రాజ్యవాదులు రెచ్చగొట్టిన కారణం. ఉచితంగా వందలకోట్ల రూపాయల విలువగల ఆధునిక ఆయుధాలను అందించినా. పాటన్ టాంకులు, కాబర్ జెట్లూ, ఇంగ్లీగిర్ కాలువ, లాహోర్ విమానాశ్రయం వంటి రక్షణ శ్రేణుల